# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

ఆదివారం 3, సెప్టెంబర్ , 2023 16 పేజీలు


## వరంగల్ కమిషనరేట్ లో సైబర్ థాణా



16లో.. పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్



## బదిలీలు, పదోన్నతులకు
# మోక్షం

2 లో..

- కోర్టు తీర్పుతో నిరీక్షణకు తెర
- నేటి నుండి దరఖాస్తుల స్వీకరణ
- ఈ నెల 12న సీనియారిటీ జాబితా ప్రకటన
- అక్టోబర్ 3న బదిలీల ఉత్తర్వులు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :

సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు సుదీర్ఘ పోరాటం చేశారు. ఏళ్ల తరబడి బదిలీలు, పదోన్నతులు కల్పించకపోవడంతో దశల వారీగా ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. 2015లో పదోన్నతులు కల్పించారు. 2017లో బదిలీలు చేశారు. ఆ తరువాత ఇంత వరకు బదిలీలు, పదోన్నతులు కల్పించలేదు. ఈ క్రమంలోనే ఉపాధ్యాయ సంఘాల నాయకులు పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం బదిలీలు జరపాలని నిర్ణయించి కటాఫ్ డేట్ ఫిబ్రవరి 1గా నిర్ణయించి ఈ ఏడాది జనవరిలో ధరఖాస్తులను స్వీకరించింది. కొందరు ఉపాధ్యాయులు ధరఖాస్తులు కూడా చేసుకున్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



16లో..

నేటి వరకు పోలింగ్ స్టేషన్లలో ఓటు నమోదు కేంద్రాలుంటాయని వెల్లడి..
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అక్టోబర్ 1, 2023 నాటికి 18సంవత్సరాలు నిండిన పౌరులు తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారం భూపాలపల్లి జడ్పీహెచ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించారు.

## పోషణ పార్కుల ఏర్పాటుకు
# అనువైన భూమిని గుర్తించాలి



ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి 16లో..

ములుగు, ప్రభాతవార్త : పోషణ పార్కుల ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్లో నీతి ఆయోగ్లో భాగంగా అత్యంత వెనుకబడిన మండలాల అభివృద్ధి కోసం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

## పల్లా గోబ్యాక్ అంటూ
# నినాదాలు

2లో..



- అర్ధనగ్న ప్రదర్శనలో ముత్తిరెడ్డి
- జనగామలో ముదిరిన బీఆర్ఎస్ టికెట్ వార్

జనగామ,ప్రభాతవార్త : జనగామలో బీఆర్ఎస్ టికెట్ వార్ రోజురోజుకు ముదురుతోంది. ఇప్పటికే యుద్ధవాతావరణం నెలకొనగా ఏ నిముషానికి ఏమవుతుదోననే టెన్షన్ వాతావరణం జనగామ బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు.

# బదిలీలు, పదోన్నతులకు మోక్షం

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో బదిలీల షెడ్యూల్ ప్రకటించగా స్పౌజ్ బదిలీల విషయంలో 10 పాయింట్లు ఇవ్వవద్దని పలువురు ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించగా స్టే ఇచ్చింది. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా తాత్కాలికంగా బదిలీలను ప్రభుత్వం నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఎట్టకేలకు అన్ని విషయాలను పరిశీలించి వివారించిన కోర్టు బదిలీలు, పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వం ఇందుకు సంబంధించి షెడ్యూల్ ప్రకటించింది. గతంలో బదిలీల నిమిత్తం చేసుకున్న ధరఖాస్తులను సైతం పరిగణనలోకి తీసుకుని నేటి నుండి చేసుకునే ధరఖాస్తులు కూడా స్వీకరించి సీనియారిటీ జాబితాలను రూపొందించనున్నారు. గతంలో బదిలీల కోసం రాష్ట్రంలో 78 వేల ధరఖాస్తులు అందినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో 58 వేలు సక్రమంగా ఉన్నట్లు వారు మాత్రమే బదిలీలకు అర్హులని అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. ప్రస్తుతం బదిలీలకు కటాఫ్ తేది సెప్టెంబర్ 1గా నిర్ణయించడంతో ధరఖాస్తులు కూడా మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే బదిలీలు, పదోన్నతులకు సంబంధించి షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. నేటి నుండి ఈ నెల 5 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు స్వీకరించనున్నారు. నేటి ను ఒడి ప్రారంభమయ్యే బదిలీల ప్రక్రియ అక్టోబర్ 3న ముగియనుంది. కోర్టు తీర్పు నేపథ్యంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులకు అదనంగా ఇచ్చే 10 పాయింట్లను తొలగించారు. ముందుగా ఈ నెల 15న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల బదిలీలను చేపట్టి ఆ తరువాత స్కూల్ అసిస్టెంట్లను ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి కల్పిస్తారు. ఈ నెల 23, 24న వారిని బదిలీ చేయనున్నారు. ధరఖాస్తులు చేసుకున్న అనంతరం ఈ నెల 6, 7న ఆన్‌లైన్ అప్లికేషన్ కాపీలను జిల్లా విద్యాశాఖ అధికారులకు అందజేయాలి. 8, 9న ధరఖాస్తులు చేసుకున్న ఉపాధ్యాయుల పేర్లను డిస్‌ప్లే చేస్తారు. 10, 11న ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తారు. 12, 13న సీనియారిటీ జాబితా ప్రకటిస్తారు. 14న ఎడిట్ ఆప్షన్లు ఉంటాయి. 15న ఆన్‌లైన్ ద్వారా ప్రధానోపాధ్యాయుల బదిలీ జరుగుతుంది. 16న ప్రధానోపాధ్యాయ పోస్టుల ఖాళీలను ప్రకటిస్తారు. 17 నుండి 19 వరకు స్కూల్ అసిస్టెంట్స్‌ను ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించే ప్రక్రియ జరుగుతుంది. 20, 21న ఖాళీ స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ప్రకటిస్తారు. 21న స్కూల్ అసిస్టెంట్లకు వెబ్ ఆప్షన్లు ఉంటాయి. 22న ఎడిట్ ఆప్షన్ అవకాశం కల్పించారు. 23, 24న స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు జరుగుతాయి. 24న స్కూల్ అసిస్టెంట్ల ఖాళీలు ప్రకటిస్తారు. 26 నుండి 28 వరకు సెకండరీ గ్రేడ్ టీచర్లను స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పిస్తారు. 29 నుండి అక్టోబర్ 1 వరకు ఎస్‌జిటిల బదిలీలకు వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇచ్చారు. అక్టోబర్ 2న ఎస్‌జిటి ఎడిట్ ఆప్షన్లు ఉంటాయి. అక్టోబర్ 3న ఎస్‌జిటి, భాషా పండితులు, పిఇటిల బదిలీలు జరుగుతాయి. 5 నుండి 19 వరకు అప్పీలు చేసుకునే అవకాశం ఉంది. ఈ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. ఏకకాలంలో నిర్వహిస్తారు. స్కూల్ అసిస్టెంట్లు పదోన్నతుల ద్వారా భర్తీ అయిన స్థానాల్లో ఎస్‌జిటిలకు పదోన్నతులు కల్పించి బదిలీలు చేస్తారు. అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకునే అవకాశం ఉంది. సీనియారిటీ జాబితాను రూపొందించేందుకు అనుసరించాల్సిన మార్గదర్శకాలను సైతం విద్యాశాఖ విడుదల చేయాల్సి ఉంది. జనవరిలో బదిలీలకు సంబంధించి షెడ్యూల్‌లో పలు మార్పులు చేశారు. ఉపాధ్యాయులు 8 సంవత్సరాలు, ప్రధానోపాధ్యాయులు 5 సంవత్సరాలు ఒకే చోట పనిచేస్తుంటే బదిలీ చేస్తారు. కటాఫ్ డేట్ సెప్టెంబర్ 1గా నిర్ణయించడంతో మరి కొంత మందికి బదిలీలు జరిగే అవకాశం ఉంది. ఆన్ డ్యూటీ ఉపాధ్యాయ సంఘాల నేతలు సీనియారిటీలో 10 పాయింట్లు ఇవ్వడం సరైంది కాదని కోర్టు వ్యతిరేకించింది. పదవీ విరమణకు మూడేళ్లలోపు ఉంటే బదిలీలు చేయరు. సీనియారిటీ జాబితా రూపొందించేందుకు అందుకు అనుగుణంగా మార్గదర్శకాలు జారీ చేయలేదని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. స్కూల్ అసిస్టెంట్ సీనియారిటీ పదోన్నతుల విషయంలో సమస్యలు ఏర్పడవచ్చని భావిస్తున్నారు. ఈ విషయంలో స్పష్టత రావాల్సి ఉందని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. వికలాంగుల విషయంలో 40 శాతం అంగవైకల్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోర్టు పేర్కొనగా జనవరిలో ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్‌లో 70 శాతం అంగవైకల్యాన్ని అర్హతగా గుర్తించాలని పేర్కొన్నారు. ఈ విషయంలో విద్యాశాఖ ఏమి స్పష్టత ఇవ్వనుందో వేచి చూస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఏళ్ల తరబడి బదిలీలు, పదోన్నతులకై నిరీక్షిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించడం, కోర్టు తీర్పు ఇవ్వడంతో తెర పడింది.

## పల్లా గోబ్యాక్ అంటూ నినాదాలు




(మొదటి పేజీ తరువాయి..)

ప్రస్తుతం జనగామలో ముత్తిరెడ్డి, పల్లా, పోచంపల్లి వర్గాలుగా బీఆర్ఎస్ వీడిపోయి ఉంది. ఐతే పల్లా తనకే టికెట్ కన్ఫాం అంటూ జనగామలో చక్రం తిప్పుతున్నాడని, ఈ క్రమంలో ముత్తిరెడ్డి వర్గీయులపై కేసులు పెడుతున్నారంటూ శనివారం పలువురు నాయకులతోపాటు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రోడ్డెక్కారు. స్వయంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి రోడ్డుపైకి వచ్చి నిరసనకు దిగారు. దళిత ద్రోహి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. అంతేకాదు.. ఎమ్మెల్యే రోడ్డుపై షర్ట్ విప్పి అర్ధనగ్న ప్రదర్శన చేశారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి దళితులపై కేసులు పెట్టించాడంటూ మండిపడ్డారు. సీఎం కేసీఆర్ వెంటనే జనగామ రాజకీయాలపై స్పందించాలని లేకపోతే పార్టీకి వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని బీఆర్ఎస్ శ్రేణులు చర్చించుకుంటున్నారు.

## వైఎస్ఆర్ సేవలు మరువలేనివి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి

**పరకాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి కొనియాడారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతిగా వెలుగొందిన వైఎస్ తెలంగాణ రాష్ట్రంలో పేదలను ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత వైఎస్‌కు దక్కుతుందన్నారు. రాష్ట్రం దారిద్ర రేఖకు దిగువన పేదలు రోగాల భారిన పడితే లక్షల రూపాయలు వైద్య ఖర్చులు చెల్లించి ఆర్థిక స్తోమత లేదని ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించి పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రాణాలు కాపాడి ప్రాణదాతగా నిలిచారన్నారు. వృద్ధుల కోసం పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి ముదుసలి జీవితాలకు వైఎస్ అండగా నిలిచారన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువు కోసం ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి ఎన్నో వేలమంది విద్యార్థుల ఉన్నత చదువులు చదివేలా వైఎస్ సహకరించాలన్నారు. నిల్వ నీడ లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, ఇచ్చి నీడ



లేని బలహీన వర్గాల ప్రజలకు నీడగా నిలిచారన్నారు. దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పటికి అమలు చేసిన పాపాన పోలేదన్నారు. పేదల కోసం డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇచ్చి నిల్వ నీడ లేని పేదలకు ఆదుకుంటామని హామి ఇచ్చిన సీఎం కేసిఆర్ దాని అమలులో పూర్తిగా విఫలమయ్యారని రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దేవేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజల సమస్యల పరిష్కారంలో ఆది నుండి ముందున్న పార్టీ కాంగ్రెస్ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉన్నారని, కాంగ్రెస్ పార్టీని ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎంపిపి ఒంటేరు రామ్మూర్తి, చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి బిక్షపతి, మల్లక్కపేట, మాజీ సర్పంచ్ అల్లం రఘు, నారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంగి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మంద నాగరాజు, దావు పరమేశ్వర్, గూడెల్లి సదన్‌కుమార్, మాచవేన అజయ్, కట్టగాని రాకేష్, మడికొండ చంగల్, జిల్లెల్ల రజినీకంత్, బొమ్మకంగి రాజ్‌కుమార్, కేతపాక రాజయ్య, అర్షం సుధాకర్, ఆయా గ్రామల అధ్యక్ష, కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జన హృదయనేత వైఎస్

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రఘు

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైఎస్. రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా శనివారం మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మరియు ముఖ్యనాయకులు, కార్యకర్తలు వైఎస్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రఘు జన హృదయ నేత వైఎస్. రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. పేద, బడుగ, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన మహనీయుడని కొనియాడారు. సీఎంగా ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే ఉచిత విద్యుత్‌కై తొలి సంతకం చేసి రైతు బాంధవుడయ్యాడని అన్నారు. నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే ఉద్దేశంతో ఫీజు రియంబర్స్‌మెంట్‌ను తీసుకొచ్చారని, అలాగే ఆరోగ్య శ్రీ పథకంతో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించిన ప్రాణ దాతని కొనియాడారు. ఇందిరమ్మ ఇల్లు, రూ. 2 లకే కేజీ బియ్యం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడు వెఎస్. రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన యల్లయ్య, మధుబాబు, కొండగొర్ల పోశయ్య, ఉప సర్పంచ్ కర్ల అరుణ, సాధనపల్లి లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తునికాకు బోనస్ చెల్లించాలని

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

### అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యంతో అడవులకు అన్యాయం



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**

తునికాకు బోనస్ చెల్లించాలని కోరుతూ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక అటవీశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రఘు మాట్లాడుతూ అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యంతో తునికాకు సేకరించిన వారికి కూడా తునికాకు కల్లేదారు కుటుంబాలకు మరియు అటవీశాఖలో పనిచేస్తున్న వారి బంధువులకు, వారి స్నేహితుల ఖాతాలలోకి తునికాకు బోనస్ డబ్బులు ఒక్కొక్కరి పేరు మీద రూ. 20 వేల నుండి రూ. 1 లక్ష వరకు జమ చేయడం ఎంత వరకు సమంజసమని మండి పడ్డారు. వెంటనే అటవీశాఖ అధికారులు నిజమైన తునికాకు సేకరించిన అర్హులను గుర్తించి వారి ఖాతాలో తునికాకుబోనస్ డబ్బులను జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన యల్లయ్య, మధుబాబు, కొండగొర్ల పోశయ్య, ఉప సర్పంచ్ కర్ల అరుణ, సాధనపల్లి లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

**పరకాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

మండలంలోని కొకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మాలపల్లి సంతోష్(చార్లెస్) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు మృతుని కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సాయాన్ని శనివారం పంపించారు. ఆ కుటుంబానికి తన సానుభూతిని కొండా వ్యక్తం చేశారు. ఆయ పంపిన ఆర్థిక సహాయాన్ని దేవేందర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి మృతుని కుటుంబానికి అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్‌కి మృతుడు సంతోష్ అంకిత భావంతో సేవలు అందించాడని, పార్టీ ఒక మంచి కార్యకర్తను కోల్పోయిందన్నారు. కాంగ్రెస్‌కి సంతోషన లేని లోటు తీరనిదన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముంద నాగరాజు, గూడెల్లి సదన్, మాచవేన అజయ్, కట్టగాని రాకేష్, కొకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ధర్మల సదానందం, మేకల కుమారస్వామి, చుక్కా ప్రవీణ్, మేకల చిరంజీవి, మంద కర్ణాకర్, చుక్కా కుమార్, కార్తికేయ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి రైతు దుర్మరణం

**మేడారం, ప్రభాతవార్త :**
పంట నీళ్ళు పెట్టే క్రమంలో మోటారు తగిలి విద్యుత్ షాక్‌కు గురై రైతు చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం నర్సాపురం జీపీలో నేతకానిగూడెంకు చెందిన సునారికాని సారయ్య అనే రైతు గౌరారం వాగు సమీపంలో రెండు ఎకరాల పంట సాగు చేస్తున్నాడు. నాలుగు రోజులుగా ఎండలు పెరిగాయి. వర్షాలు కురవకపోవడంతో నీళ్ళ తడి లేకుండా పొలం ఎండిపోతుంది. తన పొలంలోని బోరు మోటార్ పనిచేయకపోతే తండ్రి, కొడుకులు ఇద్దరు మోటార్‌ను బాగు చేశారు. అనంతరం ఇద్దరు కలిసి ఇంటికి చేరుకున్నారు. పశువులను మేపేందుకు కొడుకు అడవికి వెళ్ళాడు. ఇదే క్రమంలో సాయంత్రం 6 గంటలకు తండ్రి సారయ్య పొలం వద్దకు చేరుకున్నాడు. ఆ గ్రామంలో కరెంటు లేదు. సారయ్య మోటార్‌ను ఆన్ చేసి వస్తున్న క్రమంలో కరెంటు వచ్చింది. మోటార్‌ను దాటుతుండగా విద్యుత్ వైర్ తగిలి కింద పడిపోయాడు. చీకటి కావడంతో ఆ ప్రాంతంలో ఎవ్వరూ లేకపోవడం సారయ్యను గుర్తించలేకపోయారు. విద్యుత్ షాక్‌కు పూర్తిగా తగలడంతో కుడి చెయ్యి, పొట్ట భాగమంతా తీవ్రంగా గాయపడింది. అరుపులు అరుస్తూ కొట్టుకో సాగాడు. ఇంత లోపలే ఇంటికి



చేరుకున్న కొడుకు పొలం వద్దకు వచ్చే సరికి తండ్రి కదలకుండా పడి ఉన్నాడు. కరెంటు షాక్‌కు గురయ్యాడని తెలుసుకుని కట్టెతో వైర్‌ను దూరంగా పడేశాడు. అప్పటికే తండ్రి చనిపోయి ఉన్నాడు. తండ్రిని తీసుకుని వెళ్ళి గూడెంకు చేరుకున్నాడు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు బోరున విలపించసాగారు. కు టుంబ పోషకుడు మృతిచెందాడని రోధించసాగారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని ఆ గూడెం వాసులు నర్సాపురం గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# తునికాకు బోనస్ నగదు చెల్లించాలని అటవీశాఖ కార్యాలయం ముందు ధర్నా

**ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త:**
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో తునికాకు సేకరణ చేసిన వ్యక్తులకు డబ్బులు అటవీశాఖ అధికారులు బ్యాంక్ ఖాతాలో చెల్లించాలని అటవీశాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం మండల కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా చిటమట రఘు మాట్లాడుతూ, ఏటూరునాగారం మండల కేంద్రంలో గ్రామాలలో తునికాకు సేకరణ చేసిన వ్యక్తులకు తునికాకు బోనస్ డబ్బులు అటవీశాఖ అధికారులు బ్యాంక్ ఖాతాలో జమ చేయకుండా కష్టపడని వ్యక్తులకు ఎలా వస్తాయని, కష్టపడిన వ్యక్తులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అన్నారు. అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం అని అన్నారు. ఒక్కొక్కరి



పేరు మీద రూ.20వేల నుండి రూ.90వేల పై లక్షకు పైన వారి అకౌంట్లలో పడినాయని. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యం వదిలి నిజమైన తునికాకు సేకరణ బోనస్ అర్హులకు బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కష్టపడిన వాళ్లకు డబ్బులు జమ కాక పనులు అన్ని వదులుకొని బ్యాంక్‌ల చుట్టూ తిరుగుతున్నారని వాళ్లకు అందరికి వారి అకౌంట్‌లలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ప్రధానకార్యదర్శి వావిలాల ఎల్లయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దోంగిరి మధుబాబు, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, ఉపసర్పంచ్ కర్ల అరుణ, మండల సహాయ కార్యదర్శి ముమ్మానేని రమేష్-ఇర్సవడ్ల కిరణ్, టౌన్ ఉపాధ్యక్షులు మామిడి రాంబాబు, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, సీనియర్ నాయకులు సాధనపెల్లి లక్ష్మయ్య, జిమిడా కళ్యాణ్, గోగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 4నుంచి జరగబోయే సమ్మెను జయప్రదం చేయండి

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 2 ప్రభాతవార్త :**
రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ శనివారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం సమావేశం కేయూలోని కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సమావేశంలో శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ ఈనెల 4వ తేదీనుంచి జరగబోయే సమ్మెకు అందరు మద్దతు ఇచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తక్షణం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో



జరుపుల చందులాల్, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ వియ్‌కుమార్, డాక్టర్ కల్పన, లక్ష్మీ, రమేష్, రాజేష్‌రెడ్డి, వందన, రాజన్‌బాబు, సౌజన్య, భాగ్యలక్ష్మీ, రుమేనా అబిదిన్, సుస్మిత, యశ్వందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేనాని పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**– కేక్‌కట్ చేసి బాణాసంచాపేల్చి సంబరాలు జరుపుకున్న అభిమానులు, జనసైనికులు**

**రాయపర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



జనసేన అధినేత, ప్రముఖ సినీ నటుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడులకను అభిమానులు, జనసేన కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబే ద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జనసేనాని పవన్‌కళ్యాణన జన్మదిన వేడుకల కార్యక్రమంలో పవన్‌కళ్యాణ్ అభిమాన సంఘం నాయకులు, జనసేన నాయకులు ఐత ప్రవీణ్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్‌గౌడ్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనసేనా పార్టీ భలోపేతం అవుతుందని అదేవిధంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో పవన్‌కళ్యాణ్ అభిమానులు, జనసేన నాయకులు కలిసికట్టుగా ముందుకు సాగి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గంలో జనసైనికులు కృష్ణ, కొండేటి శ్రీకాంత్, జలగం మమేష్, రోహిత్, గుండె రాజు, అంజి సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు దరఖాస్తులు కరువు

**పరకాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
పరకాల పట్టణంలోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు. శనివారం ఓటర్ లీస్ట్‌లో తమ పేరు ఉందా లేదా అని చూసుకునేవారు తీరా పేరు లేని ఓటర్లు నమోదు చేసుకోవడానికి అత్రుత పడగా వారి వద్ద దరఖాస్తు ఫాంలు కరువైనాయి. పక్కనున్న బడి వద్దకు వెళ్లి దరఖాస్తును నింపి ఇవ్వాలని వారు పురమాయించడం గమనార్హం. గతంలో ఓటరు లీస్టులో ఉన్న పేర్లు ఎలా గల్లంతు అవుతాయని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇది కూడా ఖజానా నింపుకోవడానికి అని జనం ఎద్దేవా చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**కాటారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలో చెప్పుల దుకాణ యజమాని బొడ్డు బాపుకు శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. బాపు భూపాలపల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి వస్తుండగా మండలంలోని బయ్యారం క్రాస్ సమీపాన రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. స్థానికులు గమనించి గాయాలపాలైన వ్యక్తిని భూపాలపల్లి ఆసుపత్రికి తరలించారు. కాగా ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు.

# నేరాలు-దారుణాలు

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన దొంతి

**నెక్కొండ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోకల మునీశ్వర్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సంపేట నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకుడు దొంతి మాధవరెడ్డి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్‌రెడ్డి, నెక్కొండ వార్డు మెంబర్ పొలిశెట్టి భానుప్రసాద్, యువ నాయకుడు బక్కి నరేష్, చంద్రుగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోక అనిల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమ్ముల చిన్నారి, గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదారం మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిళ్ల పెద్ద మల్లారెడ్డి, బక్కి కుమారస్వామి, మామిళ్ల చిన్న మల్లారెడ్డి, కొంద్ర కట్టమల్లు, పొన్నగంటి వెంకటస్వామి, ఎరుకల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళి

**పర్వతగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



వైయస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. శనివారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వర్గీయ డా.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్‌గౌడ్ మాట్లాడుతూ ఫీజు రియంబర్స్‌మెంట్ పేద విద్యార్థులను ఉన్నత విద్య చదివించిన విద్య దాత ఆరోగ్యశ్రీ పథకంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ప్రాణదాత, పంట ఎండిన నష్టపోమనే ధీమా రైతులకు కల్పించడం ద్వారా వ్యవసాయాన్ని పండుగగా మార్చిన రైతుబాంధవుడు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత భూ పంపిణి, జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన మహానేత స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపిటిసి బొట్ల మహేంద్ర, కొంకపాక ఉపసర్పంచ్ రంగురంజిత్‌గౌడ్, ఎస్సీసెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవరాజ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నీరటి ప్రశాంత్, పతంగి దేవేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగం వెంకన్న, దబ్బెట నర్సయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య సురేందర్, బొట్ల కుమార్, యూత్ కాంగ్రెస్ గ్రామ అద్యక్షులు రాము, గోపి పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి గెలుపు కోసం కష్టపడి పనిచేయాలి

**రాయపర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. మండలంలోని కొలన్‌పల్లి, బురహాన్‌పల్లి గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి నయీం, మాజీ జడ్పిటిసి వంగాల నర్సయ్య, సర్పంచ్‌లు సూదుల దేవేందర్, పెండ్లి రజిని సుధాకర్, ఎంపిటిసి బిజ్జల సంధ్య, సోమయ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్లు తోట సుదర్శన్, టిఆర్ఎస్ నాయకులు బాబు, రెడ్డి కిషన్ పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి

**కాటారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల గ్రామ పంచాయతీ పరిధిలోని కామన్‌పల్లి, బోడాయిగూడెం గ్రామాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌కు శనివారం పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి వినతి పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కామన్‌పల్లి, బోడాయిగూడెం గ్రామాలలో వంద శాతం ఆదివాసీ గిరిజన ప్రజలు ఉన్నారన్నారు. పలిమెల గ్రామ పంచాయతీ కేంద్రం నుండి కామన్‌పల్లి గ్రామం 6కిలో మీటర్ల దూరంలో, బోడాయిగూడెం గ్రామం 3కిలో మీటర్ల దూరంలో ఉందని



తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో గిరిజన తండాలను, గూడాలను గ్రామ పంచాయతీలుగా తీర్చినట్లు తెలిపారు. అలాగే పలిమెల గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదివాసీ గిరిజన గూడాలైనా కామన్‌పల్లి, బోడాయిగూడెం



గ్రామాలను పరిపాలన సౌలభ్యం కోసం నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి, ఆదివాసీ గిరిజన ప్రజలకు స్వపరిపాలన చేసుకునే అవకాశం కల్పించాలని వినతి ద్వారా వారు కోరారు.

# అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి -ఘనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, పాలకవర్గం ప్రమాణ స్వీకారం -రూ.25కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన -సిఎం కేసిఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయం : గండ్ర జ్యోతి**



**చిట్యాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

సిఎం కేసిఆర్ సుపరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అన్నపూర్ణగా అవతరించిందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, వరంగల్ జడ్పీ ఛైర్‌ఫర్సన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిలు అన్నారు. చిట్యాల మండల వ్యవసాయ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం వ్యవసాయ మార్కెట్‌లొ ఘనంగా జరిగింది. తొలుత రూ.25కోట్ల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల ప్రహరీ గోడ, అదనపు గదుల నిర్మాణాలకు లాంఛనంగా శంకుస్థాపన అనంతరం నూతన ఛైర్మన్ కోడారి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిలు హజరై నూతన ఛైర్మన్‌గా కోడారి రమేష్, వైస్ ఛైర్మన్‌గా కూర మహిపాల్ రెడ్డి, డైరెక్టర్‌లచే ప్రమాణ స్వీకరాం చేయించారు. చిట్యాల, భూపాలపల్లి మార్కెట్‌ల ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల ఎంపిపిలు, జడ్పీటీసీలు దావు వినోద-వీరారెడ్డి, రెడ్డి మల్లారెడ్డి, గొర్రె సాగర్, పులి తిరుపతి రెడ్డి, జోరుక సదయ్య, పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటీసలు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మె నోటీసు అందజేత

**కాటారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు సిద్ధమని తెలుపుతూ మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధికకు శనివారం ప్రాజెక్టు లీడర్లు ఎం.శ్రీలత రెడ్డి, సత్యవాణిలు సమ్మె నోటీసును అందజేశారు. ఈసందర్భగా వారు మాట్లాడుతూ..అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఫెన్షన్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10లక్షలు, హెల్పర్‌లకు రూ.5లక్షలు చెల్లించాలన్నారు. వేతనంలో సగం ఫెన్షన్ నిర్ణయించాలన్నారు. 60సంవత్సరాలు దాటిన అంగన్‌వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే రూ.5లక్షలు చెల్లించాలన్నారు. ప్రమాద భీమా సౌకర్యం రూ.5లక్షలు చెల్లించాలని కోరుతూ అదేవిధంగా సమ్మె నోటీసులో తెలియజేసిన ఇతర డిమాండ్స్‌లను అన్నింటిని పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## వల్మిడి సీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్టలో పాల్గొనాలి

**రాయపర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలో 100 కోట్ల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన వల్మిడి సీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహానాయక్, రైతుబంధు మండలాధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆలయ ప్రచార రథాన్ని సర్పంచ్ గారే నర్సయ్యతో కలిసి ప్రారంభించారు. జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మార్గం సారంగం, జిల్లా మహిళా నాయకురాలు కాంచనపల్లి వనజరాణి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి నయీమ్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అద్యక్షులు ముద్రబోయిన సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, దేవస్థాన డైరెక్టర్ చిన్నాల ఉప్పలయ్య, మండల పార్టీ సీనియర్ నాయకులు మల్యాల నర్సింహమూర్తి, మచ్చ సత్యం, ఎనగందుల యాదగిరి, పోగులకొండ వేణు, ఎండి. అక్బర్, బండి లింగయ్య, నాగుల రాంబాబు, పయ్యావుల కుమార్, మర్రి వెంకటేశం, పీరని వెంకన్న, ఐత కుమార్, గుడ్ల గురునాథం, చెవ్వ యాకయ్య, పూజరి సంతోష్, యాకయ్య, పీరని పరశురాములు, మేస్త్రి కుమార్, గారే ఎల్లయ్య, పాల్గొన్నారు.

## కేయూలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 2 ప్రభాతవార్త :**

కేయూ మొదటి గేటు వద్ద ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్, విద్యార్థి, నిరుద్యోగ సంఘాల ఆధ్వర్యంలో దివంగత మహానేత స్వర్గీయ డాక్టర్ వైఎస్ఆర్ 14వ వర్ధంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఆశావహులు సోల్తి కిరణ్‌గౌడ్ పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ కేయూ అద్యక్షులు పాషా, విద్యార్థి నిరుద్యోగ నాయకులు అంబాల రాజేష్, విద్యార్తి ఉద్యమ నాయకులు సుధగాని మధు, అన్వేష్, మహేందర్, శ్రీను, కృష్ణ, మహి, నాగరాజు, అన్వేష్, రమేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయానికి దాతలు చేయూత

**-రూ.60వేల విలువగల వంట సామాగ్రి వితరణ**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయానికి, దాతలు శనివారం డింపెల్లి సూర్యకాంతమ్మ కుమారుడు విజయ్ అర్జున్ రాజు-ఉమ కుందుల రాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం తన కుమారుడు బాల గంగాధర్-ఝాన్సీ, బాలు-రమాదేవి అయ్యప్ప దేవాలయానికి రూ.60వేల విలువగల వంట సామాగ్రిని హరిహర క్షేత్రం, పరాశక్తి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డి. గాంధీకి అందజేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయ్ అర్జున్ రాజ్, ఉమ దంపతులు. బాల గంగాధర్, ఝాన్సీ బాలు దంపతులు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు, గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆలయమునకు వంట సామాగ్రి, అన్నదాన కార్యక్రమం చేసిన దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాచినేని రాధాకృష్ణ, వంగూరి వెంకటరమణ, జంపాల సత్యనారాయణ, చలం, గుర్రం వేణు, అయ్యప్పస్వామి భక్తమండలి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్‌గా మండ రవి

**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్‌గా మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మండల రవిని నియిమించినట్లు డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన రవి మాట్లాడుతూ..నానియామకానికి కృషి చేసినా జిల్లా, మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి చెల్పూర్ ఎంపిటీసీ దంపతులు రూ.51,116ల అందజేత



**గణపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

భూపాలపల్లి మంజూర్ నగర్‌లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి-జ్యోతి లోక కళ్యాణం కోసం నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో తమవంతు విరాళంగా రూ.51,116లను చెల్పూర్ రెండవ ఎంపిటీసీ చెన్నూరి రమాదేవి-మధూకర్ కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా దైవకార్యంలో అందరూ భాగస్వాములు కావాలని, సెప్టెంబర్ 5,6,7,8తేదీలలో ఆలయ ప్రతిష్టన కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు.

## డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**- బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు విశాల్**

**రాయపర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఆరూరి విశాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఆవరణంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇంచార్జిలు ఆశ్రఫ్‌పాషా, సంకినేని ఎల్లస్వామి, నాగపూరి సోమన్న, గారే కిరణ్, సాయి, కిరణ్, మేడి ప్రశాంత్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



మండలంలోని కొత్తూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు చిప్ప శ్రీనివాస్ సోదరుడు చిప్ప వినోద్‌కుమార్, బురహాన్‌పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొమ్మటి కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా బాధితు కుటుంబాలను శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయ కులు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానయక్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, స్థానిక సర్పంచ్ కందికట్ల స్వామి, మండల పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి కేసీఆర్

**-ప్రభుత్వ చీఫ్‌వి దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త- హన్మకొండ:
తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి ప్రదాత అని ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా పశ్చిమ నియోజకవర్గం కాజీపేట పరిధిలో 47,63 డివిజన్లలో పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఒక కోటి రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను, ప్రారంభించి శంకుస్థాపన చేశారు. 47వ డివిజన్ రాంగనర్ కడిపికొండ రోడ్డులో, సీసీ రోడ్డు డ్రైనేజి పనులను ప్రారంభించారు. 63వ డివిజన్ కాజీపేట అంబేద్కర్‌నగర్‌లో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌కి శంకుస్థాపన చేశారు. బృందావన కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి నాయకులను బిఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ఏ ఆలోచన చేసినా ఏ కార్యక్రమం తీసుకొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి మెజారిటీ రైతాంగం కోసం సకలజనుల కోసం అనేక రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొచ్చిన విషయం అందరికి తెలుసన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది ఎంతో అనుభవంతో ప్రజల కష్ట సుఖాలను తెలిసినటువంటి నాయకులకే ఇటువంటి కార్యక్రమాల అమలు చేయడం సాధ్యమవుతుందన్నారు. గతంలో సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రభుత్వాలు ఉండే దేశంలో అనేక ప్రభుత్వాలు ఉండే కానీ తెలంగాణ రాష్ట్రం రాకముందు ఇక్కడ ఏవిధమైనటువంటి కష్టాలు, నష్టాలు అనేకమైనటువంటి ఇబ్బందులు ఈ ప్రాంత ప్రజలకు తెలుసు అటువంటది తక్కువ సమయమే అయినప్పటికి అద్భుతమైనటువంటి విజయాలు సాధించిన ఘతన బిఆర్‌ఎస్ పార్టీ, మన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అని అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. గత



ప్రభుత్వ పాలనలో 65 ఏళ్లు ఎదురుచూసినా కాని కరెంట్ రాలేదు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆరు నెలల్లో కరెంటు వచ్చింది. రెండేళ్లకు 24 గంటలు వచ్చింది. అదేవిధంగా చదువును సంబంధిత రెసిడెన్షియల్ స్కూల్స్ కావచ్చు అనేక వర్గాలకు పెన్షన్లు ఇచ్చే విషయం కావచ్చు ఇవన్నీ కూడా ఎక్కడా కూడా అటువంటి పథకాలు ఏ రాష్ట్రంలో లేవు అని అన్నారు. బీసీ బందు మైనార్టీ లోన్స్, దళితబందు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు.

# ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో పీసా చట్టాన్ని బలోపేతం చేస్తాం

**– బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర ప్రణాళిక సంఘం, ఉపాధ్యక్షుడు**

ప్రభాతవార్త- హన్మకొండ:
తెలంగాణ రాష్ట్రంలో ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో అమలులో ఉన్న పీసా చట్టాన్ని బలపరుస్తామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శనివారం హన్మకొండలో ఏర్పాటు చేసిన పీసా కమిటీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కొమురం ప్రభాకర్ సభాధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఏజెన్సీ ప్రాంతంలో పీసా గ్రామ సభలకు పూర్తి అధికారాలు ఉన్నాయని గ్రామ



సభల ద్వారానే ఆదివాసీ, గిరిజనులకు అభివృద్ధి మరింత చేరువవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చిన్న చిన్న గూడాలను తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించి స్వయం నిర్ణయ అధికారం కలిపిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 ఏజెన్సీ జిల్లాలో 9మంది పీసా జిల్లా సమన్వయ కార్తలను, మండల సమన్వయ కర్తలు, 1278 ఏజెన్సీ గ్రామ పంచాయతీలలో మోబిలైజర్‌లను ఒక రాష్ట్ర సమన్వయ కర్తను నియమించే విధంగా పంచాయతీ రాజ్ మంత్రి, అధికారులతో సమావేశం నిర్వహించి వీరికి గౌవర వేతనాన్ని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ప్రొఫెసర్ ఈసం నారాయణ, ఇండ్ల నాగేశ్వరరావు, కొమురం ప్రభాకర్, ఆర్కా వసంతరావు, ఆగబోయిన రవి, సమ్మయ్య, ఈర్ప రాజు, ఇండ్ల సమ్మయ్య, జోగ నరేంద్ర, ఇర్ప వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళి



ప్రభాతవార్త- హన్మకొండ:
జనహృదయన నేత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘన నివాళ్లర్పించారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి అబ్జర్వర్, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్‌దళ్లి హాజరయ్యారు. ముందుగా జన హృదయనేత సంక్షమ పథకాల స్ఫూర్తి ప్రదాత ఉమ్మడి ఆంధ్రప్రదేష్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డికి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించి ఆయన సేవలను కొనియారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిదన్నర సంవత్సరాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేసింది ఏమి లేదున్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త వారి జెండా అజెండా కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. యువతకు ఉపాధి కల్పించడంలో మహిళలపై జరుగుతున్నా అత్యాచారాలను అరికట్టడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షురాలు బంద్రు శోభరాణి, మాజీ ఎంఎల్‌సి కొండా మురళి, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయ కర్త డా.రియాజ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు దొమ్మాటి సాంబయ్య, కూచన రవళి టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, ఈవి శ్రీనివాస్‌రావు, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ పీహెచ్‌డీ అడ్మిషన్‌లలో అవకతవకలు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :
కేయూ విద్యార్థి సంఘం నాయకులు పరిపాలన భవనంలోని కమిటీ హాల్‌లోకి వెళ్లి కేటగిరి 2 పీహెచ్‌డీ అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయని విద్యార్థి నాయకులు ఆరోపణ చేశారు. వీసీ రిజిస్ట్రార్లతో వాగ్వాదానికి దిగి విద్యార్థి సంఘాల నాయకులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా మొండిగా వీసీ విద్యార్థులను భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుక అణచివేయాలని కుట్రలో భాగంగానే పీహెచ్‌డీ అడ్మిషన్లురాకుండా ముందుగానే డీన్లతో చర్చించుకుని పీహెచ్‌డీ అడ్మిషన్లు ఉద్యమకారులకు ఇవ్వద్దని వారికి ఇస్తే మనం చేసేటువంటి అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తారనే భయంతో విద్యార్థి ఉద్యమకారులను అణచివేస్తున్నారన్నారు. కేటగిరి 2 అడ్మిషన్లు పారదర్శకంగా జరిగినట్లయితే ఇంటర్వ్యూలో పాల్గొన్నటువంటి అభ్యర్థుల జాబితాను ప్రకటించకుండా కొంతమందిని ప్రకటించడం వల్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ప్రతీ విద్యార్థి తనకు వచ్చినటువంటి మార్కుల జాబితాను ప్రకటించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రోజువారిగా నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగరాజుగౌడ్, టీఆర్‌ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ లంక రాజగోపాల్, నాయకులు కందికొండ తిరుపతి, ఎంఎస్‌ఎఫ్ కేయూ ఇన్‌చార్జి డా.వద్దేపల్లి మధు, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు పాషా, రాకేష్, ఎంవీవీనాయకులు ప్రసాద్, డీఎస్పీ నాయకులు శంకర్ పాల్గొన్నారు.






## ఓటరు నమోదు కోసం ప్రత్యేక శిబిరాల ఏర్పాటు

ప్రభాతవార్త- హన్మకొండ:
ఓటరు నమోదు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. శనివారం కలెక్టర్ కిట్స్ కాలెజి ఆడిటోరియంలో ప్రత్యేక




శిబిరాల నిర్మాణం తీరుతెన్నులను, ఓటరు జాబితాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ నాయకున్ని ఎన్నుకునే వెసులుబాటును భారత రాజ్యాంగం కల్పించిందని, ప్రతి పౌరుడు ఎన్నికలలో పోలింగ్ బూతుకు వెళ్లి తమ ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. జిల్లాలో నేడు, రేపు ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రత్యేక శిబిరాల రోజులలో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులు ఓటరు జాబితాలో అందుబాటులో ఉంటారని తెలిపారు. కొత్తగా ఓటరు నమోదుకు ఫారం-6 సవరణ, మార్పులు చేర్పులు ఫారం 8, తొలగింపుకు ఫారం 7ను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేనీ కలెక్టర్ శ్రద్ధశుక్ల, జీఎం ఇండ్రస్టీ హరిప్రసాద్, కిట్స్ కాలేజి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కాజీపేటలో గల జూబ్లీ మార్కెట్ హైస్కూల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక కార్యక్రమం పరిశీలించారు.

## గిరిజనబందు వెంటనే ప్రకటించాలి

**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్**

ప్రభాతవార్త- హన్మకొండ:
గిరిజనులకు పదిలక్షల రూపాయల గిరిజన బందును ప్రకటించాలని సిపిఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్



డిమాండ్ చేశారు. శనివారం గిరిజన సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా హన్మకొండ జిల్లాలో గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానాలను వెంటనే అమలు పరచాలని, గిరిజనులకు పదిల లక్షల గిరిజన బందును వెంటనే అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు శంకర్‌నాయక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి, జిల్లా సమితి సభ్యులు కొట్టెపాక రవి, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లావుడ్య రమాదేవి, ఉపాధ్యక్షులు అంబి సాంబయ్య, సహాయ కార్యదర్శి కేతావత్ రాము తిరుమల, వెంకటేష్, భూక్య స్వరూప, ప్రమీల, మాలోతు మంగ, సాయికృప, లావుడ్య కైక పాల్గొన్నారు.

## హిందూవాహిని ఆధ్వర్యంలో తెలంగాణ అమరులకు ఘన నివాళి

ప్రభాతవార్త- హన్మకొండ:
నిజాం విముక్త అమృతమహోత్సవాలు, పరకాల హత్యాకాండ జరిగి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆ యొక్క అమరవీరులు నివాళ్లర్పిస్తూ హిందూవాహిని



ఆధ్వర్యంలో 75వ రాయల్ ఎన్ఫీల్డ్ బైకులపై హైదరాబాద్ బేగంపేట నుండి పరకాల అమరదామం వరకు నిర్వహిస్తున్న బైక్ ర్యాలీకి హిందూవాహిణి ఆధ్వర్యంలో కాజిపేట చౌరస్తా, హనుమకొండ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదికల వద్ద ర్యాలీపై పూలు చల్లి స్వాగతం పలికి బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, జిల్లా బిజెపి నేతలు, హిందూ బాంధవులు. పాల్గొన్నారు.

# జనహృదయ నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళి

**నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. జనహృదయనేత పేద ప్రజల పెన్నిధి దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ ఆయన పాలన రామరాజ్యం తలపించేనని పేదల కోసం చివరి శ్వాస వరకు పరితపించిన నాయకుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని సంక్షేమమే ప్రధాన ఎజెండాగా కార్యకర్తలే సైనికులుగా కాంగ్రెస్ పార్టీయే ప్రాణంగా పనిచేసిన గొప్ప నాయకుడు వైఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ తదితరులు



పాల్గొన్నారు.

### దుగ్గొండిలో....

మండలంలోని గిర్నిబావి పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు అధ్యక్షతన ఘనంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన గొప్ప నాయకుడు అని వారి పరిపాలనలో ఇందిరమ్మ ఇల్లు ఆరోగ్యశ్రీ పథకం, పేదలకు వైద్యం గాని పేద విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్ గాని అందింది. మహిళా సంఘాలకు పావుల వడ్డీ రుణాలు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగే నర్సింగరావు, నాచినపల్లి గ్రామ సర్పంచ్ పెండ్యాల మమత రాజు, మాజీ ఎంపిపి అనుముల రాజిరెడ్డి, వలస రామ్మూర్తి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరిగే ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యెడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల ఉపాధ్యాయులు రేపూరి వెంకటరెడ్డి, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జయరాం, ఆదిరెడ్డి, భాస్కర్, నాగరాజు, మట్ట రమేష్, రాజేశ్వరరావు, మట్టస్వామి, యువజన కాంగ్రెస్ నాయకులు పొదిళ్ల నరేష్, కొరె రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు మండలంలో శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్, నాయకులు నర్సయ్యగౌడ్, వెంకటరెడ్డి, యాకయ్యగౌడ్, రమేష్‌యాదవ్, తప్పెట రమేష్, ఆవుల రాములు, తిరుపతిరెడ్డి, నర్సునాయక్, రాజేందర్ తదితరులు ఉన్నారు.




## పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజున జనసేనా కార్యాలయం ప్రారంభం



**నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మేరుగు శివకోటియాదవ్ జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అలాగే పార్టీ కార్యాలయంలో విందు భోజనాన్ని ఏర్పాటు చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి శివకోటి యాదవ్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జనసేనా పార్టీ నర్సంపేట నియోజకవర్గంలో పోటీ చేస్తుందని, అధినేత పవన్‌కళ్యాణ్ నర్సంపేట నియోజకవర్గంలో ఎన్నో ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించి తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలపై పోరాటం చేసి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో జనసేన మార్పు తీసుకువస్తూ ముందుకు నడుస్తుందని, ఇతర పార్టీల డబ్బులు ప్రభావంతో రాజకీయం చేస్తుంటే, జనసేన మాత్రం సైద్ధాంతిక బలంతో సంకల్ప బలంతో పార్టీ భావజాలానికి కట్టుబడి నిజాయితీతో కూడిన రాజకీయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వంగ మధు, ఒర్సు రాజేందర్, షేక్ హుస్సేన్, కోల మౌనిక, లహరి, గంగుల రంజిత్, బొబ్బ పృథ్విరాజ్, రోడ్డ శ్రీకాంత్, కల్మూరి ఐలు, అరుణ్, కార్తిక్, సుమన్, సురేష్, శివ, కృష్ణ, నితిన్, కిరన్, నియోజకవర్గ జనసైనికులు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దొంతి

**దుగ్గొండి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

మండలంలోని గిర్నిబావి కన్యక ఫంక్షన్ హాల్‌లో చపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల జ్యోతి యాదవరెడ్డి దంపతుల కుమారై మేఘనారెడ్డి రవితేజల వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, దుగ్గొండి మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



చిట్యాల తిరుపతిరెడ్డి, నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నైనాల అశోక్ పాల్గొన్నారు.

## బీసీల సింహగర్జన సభను విజయవంతం చేయాలి

**నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియం గ్రౌండ్‌లో సెప్టెంబర్ 10న జరిగే బీసీల సింహ గర్జన వాల్ పోస్టర్లను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, నర్సంపేట నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జి ద్యాగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఇది ఆత్మగౌరవ పోరాటం కావున నర్సంపేట నియోజకవర్గ నుండి బీసీ కులాలతో పాటు ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారు కూడా మన బీసీల రాజకీయ సత్తాను ఐక్యతను చాటి చెబుతూ ఈ బీసీల సింహగర్జన బహిరంగ సభలో అగ్రకుల ఆధిపత్య పార్టీలపై సమరభేరి మోగించి సామాజిక న్యాయం సబ్బండ కులాల అధికారం చేపట్టడానికి చేయి చేయి కలిపి ఉప్పెనల అధిక సంఖ్యలో కదిలి బీసీల విజయభేరిని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక గౌరవ సలహాదారులు బానోతు సంగులాల్, ఎలిహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు వాసునాయక్, బీసీ సంఘం జిల్లా ముఖ్య సలహాదారులు బహుజన ఐక్యవేదిక కన్వీనర్ డా.వి.ఎంజయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి డా.పెండెం భాస్కర్, సాంబరాతి మల్లేషం, బీసీస్ పార్టీ జిల్లా నాయకులు బుర్రి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో పాలాభిషేకం



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

మండలంలోని ముస్లిం, మైనార్టీల ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి కేసిఆర్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మండలంలో ఉన్నటువంటి ఈద్గలు, కబరస్తాన్‌ల మరమ్మత్తు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో రూపాయలు 43లక్షలు మంజూరి అయ్యాయి. ఈ మేరకు ముస్లిం మైనార్టీలు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫిల ఆధ్వర్యంలో చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల కన్వీనర్ కుండె మల్లయ్య, ముస్లిం మైనార్టీ సంఘం అధ్యక్షుడు ఎండి. అయూం, కోఆప్షన్ సభ్యులు ఎం.ఏ. గఫర్, ఖాదర్‌పేట జడ్పిటిసి దారావత్ శ్రీను, జున్నుతుల రాంరెడ్డి, కంది కృష్ణచైతన్యరెడ్డి, మహేందర్‌రెడ్డి, ఎండి.రఫీక్, యాకుబ్‌పాషా, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీని తక్షణమే ప్రకటించాలి

**నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



25వేల పోస్టులతో కూడిన మెగా డీఎస్సీని తక్షణమే ప్రకటించాలని నర్సంపేట నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు బేతి భరత్ అన్నారు. శనివారం ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బల్మూర్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్ ఎదురుగా ఒక్క రోజు దీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. 25వేలతో మెగా డీఎస్సీని తక్షణమే ప్రకటించాలన్నారు. మెగా డీఎస్సీలో ప్రమోషన్లను ఖాళీలను చూపించా లన్నారు. ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ఖాళీలను వెంటనే ప్రకటించాలన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను ప్రైవేటుకు ధీటుగా బలోపేతం చేయాలన్నారు. స్టూడెంట్ రేషియో కాకుండా సబ్జెక్టుల రేషియో ప్రకారం ఖాళీలను భర్తీ చేయాలన్నారు.

## లింగగిరిలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

మండలంలోని లింగగిరి గ్రామంలో పలు కుటుంబాలు బిఆర్ఎస్ నుండి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు చిందం కుమార్ ఆధ్వర్యంలో మైదం మాణిక్యం మల్లయ్య, మాదారపు అక్షిత్, వినోద్, కొమ్మాలుతో పాటు మరికొంత మంది పార్టీలో చేరగా వారందరికి మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల



పార్టీ అధ్యక్షులు భూక్యగోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకట రెడ్డి, ఉపాధ్య క్షులు రమేష్‌యాదవ్, ఆవుల రాములు, చీకటి రాజు, ఒరుగంటి ప్రభాకర్‌రావు, మాదారపు చరణ్, కుక్కల అశోక్, మంద సోమలు, జక్కుల సల్మాన్ తదితరులు ఉన్నారు.

# సిఎం కేసిఆర్‌కు పాలాభిషేకం చేసిన వివోఏలు

**ముఖ్య అతిథులుగా హాజరైన జడ్పీటీసీ రుద్రమదేవి, ఎంపీపీ బుర్ర రజిత, మండల అధ్యక్షులు రమణారెడ్డి**

**ములుగు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**
వివోఏల వేతనాలు పెంచినందుకు గాను వివోఏల ములుగు జిల్లా అధ్యక్షురాలు శెట్టి మంజుల ఆధ ర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పాలాభిషేకం కార్యక్రమానికి జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాఖీ పండుగ సందర్భంగా సిఎం కేసిఆర్ వీఓఏలకు రూ. 8 వేలు నెలకు వేతనం పెంపునకు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 17 వేల 608 మంది ఐకెపి మహిళా సంఘాల సహాయకులకు లబ్ది చేకూరనుందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక కేసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ఎంపిటీసీ పోశాల అనిత వీరమల్లు గౌడ్, డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్, కో ఆప్షన్ సభ్యులు జహీర్ పాషా, సీనియర్ నాయకులు మల్క రమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్, బూర్గుపేట ఎంపిటీసీ కందారపు మధూకర్, బారాస నాయకులు ములుగు మహేందర్, చంటి భద్రయ్య, కొంతం జ్యోతి, ఎండీ. యాకూబీ, శెట్టి రాజు, ఏపిఎం సుజాత, సిసి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# మంగపేట మండలంలో ఘనంగా వైఎస్ వర్ధంతి

**మంగపేట సెప్టెంబర్2, ప్రభాతవార్త**
వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వెసి ఘనంగా నివాళులర్పించారు మంగపేట మండల నాయకులు. శనివారం మంగపేట మండల కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద మండల అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘన ంగా నివాళులర్పించారు. కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపు మేరకు స్వర్గీయ వైఎస్ఆర్ 14వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు.

ఈసందర్భంగా ఎస్టీసెల్ ములుగు జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలను అందిదించిన మానవతా మూర్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ముఖ్యమంత్రిగా భాధ్యలు చేపట్టిన వెంటనే మొదటగా ఉచిత విధ్యుత్ ఫైల్‌పై తొలి సంతకం చేసిన రైతు బాంధవుడు, ఫీజు



రీయెంబర్స్ మెంట్‌తో పాటు నిరుపేదలకు సరస్వతీ కటాక్షం పారదర్శక విధానాలతో పారిశ్రామిక అభివృద్ధి పెట్టుబడుల ఆకర్షణలో అగ్రగామి రాష్ట్రం అన్నారు. అన్నధాతలకు అండగా సంక్షేమానికి అభివృద్ధికి చిరునామా, పేదలకు సంక్షేమ ఫలాలు అందించిన మహానీ యుడు రాజశేఖర్‌రెడ్డి అని ఫీజు రీయెంబర్స్ మెంట్‌తో పెద విధ్యార్థులకు ఉన్నత విధ్యను అందించిన ప్రధాత అని ఆరోగ్యశ్రీ పథకంలో నిరుపేదలకు కార్పోరేట్ వైద్యాన్ని అందించిన వ్యక్తి పంట ఎండితే నష్టపోయారని రైతులకు భీమా కల్పించడం ద్వారా వ్యవసాయానికి పండుగలా మార్చిన రైతు బాధవుడు, జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన మహానేత వైఎస్ఆర్ అని ఆయన ఆశయాలు కొనసాగిస్తూ తెలంగాణా రాష్ఠంలో కాంగ్రేస్ పార్టీ అధి కారంలోకి రాగానే పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ జిల్లా ప్రచార కార్య దర్శి పూజారి సురేందర్‌బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా సెక్రెటరీ మసిరెడ్డి వెంకట్‌రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్‌ఖాన్, జిల్లా బీసీసెల్ కార్యనిర్వాహక కార ్యదర్శి ఎర్రంకాని చంద్రశేఖర్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, నర్రా కిషోర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మురుకుట్ల నరేందర్, చాద మల్లన్న, మైప లాలయ్య, బోడ జయరాజ్, పోదెం నాగేష్, తాలుకా సంపత్ తదితరులు పాల్గోన్నారు.

## అమర్ కుటుంబానికి పరామర్శ

పాల్గోన్న కాంగ్రేస్, బిఆర్ఎస్ నాయకులు



**మంగపేట సెప్టె ంబర్2, ప్రభాతవార్త**
మంగపేట మండలంలోని గుడ్దేలుగుపల్లెకు చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకులు అన్నపురెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి తల్లి గారు పుష్పావతి మృతి చెందడంతో వారి కుటుంబాన్ని శనివారం కాంగ్రేస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆమెకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఆయన కుటంబాన్ని పరామర్శించారు. ఈకార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య., జిల్లా కార్యదర్శి తుడి భగవాన్‌రెడ్డి, బీసీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావు, ఎస్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడ్య శ్యాంలాల్, బీసీసెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు బెవర సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఐరెడ్డి సాంబారెడ్డి, తోట అశోక్, తాలూకా సంపత్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, రైతు బందు జిల్లా సభ్యులు పచ్చా శేషగిరిరావు, మండల ప్రధాన కార్యదర్శి రాజూయాదవ్, మల్లూరు దేవస్థానం చైర్మెన్ నూతిలకంటి ముకుంధం, చల్లగురుగుల తిరుపతి, చిట్టిమల్ల సమ్మయ్య, యలవర్తి శ్రీనివాస్, కాసర్ల సాంబయ్య, మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా మహానేత వైయస్సార్ వర్ధంతి వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి రైతు బాంధవుడు దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకటకృష్ణ మాట్లాడుతూ...రైతు పక్షపతిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు చేసిన మహానుభావుడు అని ఆయన అన్నారు. రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల పంట రుణ మాఫీలాంటి పథకాలతో ఎంతో మంది పేదలను అభివృద్ధి పరచిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, జెట్టి సోమయ్య, సూదిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, పెండెం శ్రీకాంత్, పులుగుజ్జు వెంకన్న, జంపాల ప్రభాకర్, మండల మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి,చొప్పదండి వసంత, సూదిరెడ్డి జయమ్మ, మండల ఏనుగు సునీతా, బద్దం లింగారెడ్డి, బుచ్చమ్మ, విజయ తదితర నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.



# ములుగు వార్త

## గోవింద్ నాయక్‌ను పరామర్శించిన జడ్పీ చైర్మన్



**ములుగు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ప్రధానోపాధ్యాయులు పోరిక మోహన్‌లాల్ మాతృమూర్తి పోరిక మంగమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష రెడ్డి, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్‌లు వచ్చి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు, వెంకటాపూర్, మంగపేట, కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, లింగాల రమణారెడ్డి, కుడుముల లక్ష్మీనారాయణ, వేణు, పోరిక విజయ రాం నాయక్, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపూర్ జడ్పీటీసీ గై రు ద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, ప్రదీప్ రావు, మల్లూరు ట్రస్టుబోర్డు చైర్మన్ ముకుందం, మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళి



**వెంకటాపూర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**
వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్ఆర్‌టిపి అధికార ప్రతినిధి మెట్టు సురేష్ ఆధ్వర్యంలో తాళ్లపాడులోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి శనివారం ఘన నివాళి అర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాదర్ పాషా, బిక్షపతి, చాంద్ పాషా, అమరెందర్ రెడ్డి, వీరారెడ్డి, అర్జున్, తడక బిక్షపతి, తిరుపతి, ప్రతాప్, అబ్బాస్ అలీ తదితరులు పాల్గొన్నారు.


## వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో 127 మందికి ఉచిత వైద్య పరీక్షలు

**మంగపేటరూరల్ ప్రభాతవార్త:**
ములుగుజిల్లా, మంగపేట మండలంలో శనివారం రోజున వనవాసీ కళ్యాణ పరిషత్ ద్వారా వనవాసీ కళ్యాణ పరిషత్ మండల కార్యదర్శి మడి సతీష్ ఆధ్వర్యంలో తిమ్మాపురం, చింతకుంట, పాలాయిగూడెం గ్రామలల్లో వైద్య శిభిరం నిర్వహించి 127 మందికి పరీక్షలు చేసి ఉచింతంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముప్వ కృష్ణారావు, ప్రఖండ ప్రమూఖ్ చౌలం సాయిబాబు, తిమ్మాపురం గ్రామ పెద్దలు కోమరం వెంకటేశ్వర్లు, వనవాసీ కార్యకర్త రేష మహేందర్, చింతకుంట పేసా మొబలైజర్ చందా రమేష్, పాలాయిగూడెం పేసా మొబలైజర్ మడి శోభన్, ఉపాధ్యాయుడు మొడెం వెంకటేశ్వర్లు, యూత్ పిల్లలు బంగారి శివకుమార్, వాసం విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నృత్యంలో రాణిస్తున్న చిన్నారి ఇందురెడ్డి

### జాతీయ స్థాయి పోటీల్లో మూడో స్థానం పొందిన చిన్నారి





**నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

చదువుతో పాటు సాంస్కృతిక కళారంగాలలో రాణిస్తున్న కొంత మంది చిన్నారులలో ఇందురెడ్డిని ఉదాహరణగా తీసుకోవచ్చు. డివిజన్‌లోని దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన గొర్రె స్వప్న సంతోష్‌రెడ్డిల కూతురు ఇందురెడ్డి చదువుతో పాటు చిన్నప్పటి నుంచి నాట్యంలో ప్రతిభ కనబరుస్తుంది. ఇది గమణించిన తల్లిదండ్రులు ఆమెను కూచిపూడి నాట్య కళామందిరానికి పంపిస్తున్నారు. హన్మకొండలోని వరంగల్ పబ్లిక్ స్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న ఇందురెడ్డి శ్రీశివానంద నిత్యమాల కూచిపూడి నాట్యకళామండలిలో శిక్షణ తీసుకుంటుంది. కాగా ఇందురెడ్డి జిల్లా రాష్ట్ర స్థాయిలో తెలంగాణ సాంస్కృతిక కళామండలిలో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో పాల్గొని ప్రతిభను కనబర్చింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆగస్టు 26న నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి నృత్యకళా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి నార్యకళాకారిణిలు హాజరయ్యారు. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఇందురెడ్డి పాల్గొనగా జాతీయ స్థాయిలో మూడవ స్థానంలో నిలిచింది. ఇందుకు గాను శనివారం రవీంద్రభారతిలో ఇందూరెడ్డిని శాలువాతో సన్మానించి షీల్డులు బహూకరించారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ ట్రస్ట్ చైర్మన్ దీపికరెడ్డి, ప్రభుత్వ సలహాదారు కేవి.రమణాచారి, ఆర్గనైజింగ్ చైర్మన్ ఆనంద, బ్రహ్మశ్రీ తాడెపల్లి లోకనాథ శర్మల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా ఇందూరెడ్డి మాట్లాడుతూ శివానంద నిత్యమాల కూచిపూడి పాఠశాల గురువు భూంపెల్లి సుధీర్‌రెడ్డి సహకారంతో కూచిపూడి నాట్యంలో రాణిస్తూ జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరుస్తానని ఇటీవల తెలంగాణ రాష్ట్రం నిర్వహించచన దశాబ్ది ఉత్సవాల్లో సైతం ఇందూరెడ్డి పలు సంస్కృతిక ప్రదర్శనలు చేసి ప్రతిభ చూపినట్లు వారి తల్లిదండ్రులు తెలిపారు.

# వైభవంగా వల్మిడి రాములోరి గుడి ప్రతిష్ఠాపన ఉత్సవాలు

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**పాలకుర్తి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :**

వల్మిడి గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి విగ్రహాల పునఃప్రతిష్ఠాపన, ఆలయ పునః ప్రారంభ కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా, అంగరంగ వైభవంగా జరగాలని, భక్తులకు అన్నిసౌకర్యాలు కల్పించాలని, అయోధ్య, భద్రాద్రికి మించిన చరిత్ర వల్మిడిది అని, సీతారాముడు ఇక్కడ నివాసం ఉన్నాడట అది కావ్యం రాసిన వాల్మీకి ఇక్కడి వాడు కావడం మన అదృష్టం అని, ఇందుకు తగ్గట్లుగా రామాలయం నిర్మించబడిందని, ఘనమైన చరిత్రకు సాక్షిగా దేవాలయం విరాజిల్లుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని వల్మిడి గుట్టమీద సమీక్ష చేశారు. సమీక్షకు దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్ణత సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు జరగాలని ఆదేశించారు. ఆలయంలోని విగ్రహాల పునఃప్రతిష్ఠాపన ఈనెల 4వ తేదీన శ్రీశ్రీశ్రీత్రిదండి చిన్నజీయర్‌స్వామి చేతుల మీదుగా వల్మిడి శ్రీసీతారామచంద్రస్వాముల వారి విగ్రహాల పునః ప్రతిష్టాపన జరగనుండగా అత్యద్భుతంగా తీర్చిదిద్దిన కొత్తగా నిర్మించిన దేవాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారని అన్నారు. ఇంత గొప్ప దేవాలయాన్ని పనరుద్దరించి పూర్వ వైభవం తేవాలని సంకల్పించానని, సీఎం కేసీఆర్ అండగా నిలిచారని అన్నారు. సమీక్ష సమావేశంలో దేవాదాయ కమిషనర్ అనిల్‌కుమార్, కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్లు రోహిత్‌సింగ్, సుహాసిని,డీసీపీ సీతారాం, ఏసీపీసురేష్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు దేవస్థానం పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వల్మిడిలోని సీతారామచంద్రస్వామి ఆలయం పరిసరాలను వరంగల్ సీపీ రంగనాథ్ పరిశీలించి భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# మేడారానికి దేవస్థానం చేయూత ఉంటుంది

### చేపట్టబోయే పనులకు భూమి పరిశీలన
### వీఐపీల విశ్రాంతి కోసం నూతన భవనం ఏర్పాటు
### ఇంకేమైనా వచ్చే జాతరకు పనులు ఉంటే చూద్దాం
### దేవతలకు దేవాదాయ అధికారులు కమీషనర్‌లు మొక్కులు
### మొక్కుబడి పరిశీలన ఏనా .. పూర్తయ్యేది ఉందా ..?

**మేడారం, ప్రభాతవార్త :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మేడారానికి దేవస్థానం అభివృద్ధికి దోహదపడే విధంగా చేయూతగా ఉంటుందని ఆ శాఖ ఉన్నతాధికారులు, ఉప కమీషనర్‌లు అన్నారు. మేడారం మహా జాతర ఇంచార్జ్ డీసీ అయిన రాజేందర్‌తో కలిసి పలు విషయాలను చర్చించారు. శనివారం మేడారాన్ని సందర్శించి పలు విషయాలను తెలుసుకుని మాట్లాడారు. మునుపెన్నడూ రాని విధంగా మేడారం సందర్శించడం ఆశ్చర్యం ఉంది. గద్దెల ప్రాంగణంలో బీఎస్ఎన్ఎల్, ఏర్టెల్ టవర్‌ల నిర్మాణానికి కొంత భూమిని కేటాయించారు. అదేవిధంగా వీఐపీలు మహాజాతరకు వస్తే విశ్రాంతి కోసం గద్దెల వెనుక ప్రాంగణంలో కొంత స్థలాన్ని పరిశీలించి నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ పనులన్ని ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి స్వయాన చేపట్టించి చేయిస్తున్నారు. ఈ పనులు మంత్రి సత్యవతిరాథోడ్ ఆదేశాల మేరకు కలెక్టర్ యుద్దప్రాతిపదికన చేపిస్తున్నారు. ఈ క్రమంలో మేడారాన్ని సందర్శించిన పలువురు కమీషనర్‌లు, పై ఉన్నతాధికారులు దేవతలను సందర్శించుకుని పూజలు చేశారు. అనంతరం గద్దెల చుట్టూ పరిసరాల్లో పర్యటించారు. ఈవో రాజేందర్‌తో కలిసి పలు విషయాలు చర్చించారు. మహాజాతరకు ఇంకేమైనా పనులు దేవస్థానం నుండి చేపట్టేది ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. దేవస్థానం అభివృద్ధి చేయడం తమ లక్ష్యంగా పెట్టుకోవాలని ఈవోను ఆదేశించారు. అన్ని విషయాల్లోను ఈవోకు సలహాలు, సూచనలు ఇచ్చారు. దేవాలయం అభివృద్ధికి చేయూతనిచ్చే విధంగా పాటుపడాలన్నారు. చాలా కాలానికి ప్రముఖులు రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ పనులు పరిశీలన కేనా ...? పూర్తి అయ్యేది ఉందా అనే విధంగా పనులు చేయడం భక్తులకు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది క్రాంతికుమార్, మధుకర్, రాజేశ్వరరావు, బాలకృష్ణ, వీరన్న, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా గ్రంధాలయ చైర్మన్‌కు మాతృవియోగం

-నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

మంగపేటరూరల్,ప్రభాతవార్త:ములుగుజిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవిందా నాయక్ మాతృమూర్తి మంగమ్మ అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న జడ్పీ చైర్మన్, ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ రెడ్కో చైర్మన్ వై. సతీష్‌రెడ్డి, మాజీ ఎంపీ సీతారాం నాయక్ మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ కలసి మంగమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఈ దేవుణ్ణి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందాం, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఎన్నికల నిర్వాహణకు సన్నద్ధం కావాలి..

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
### ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో క్రిటికల్ పోలీంగ్ కేంద్రాలను గుర్తించాలి
### నూతన ఓటర్ల నమోదు అంశంపై పటిష్ట కార్యచరణ అమలు
### ప్రతి పోలీంగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు శిభిరాల నిర్వాహణ
### ప్రతి నియోజకవర్గ పరిధిలో స్వీప్ కార్యచరణపై పక్కా ప్రణాళిక తయారు చేయాలి
### ఆగష్టు 15నాటికి మంజూరు చేసిన ఓటరు కార్డులు త్వరితగతిని ముద్రించి పంపిణీ చేయాలి
### అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన ఓటు హక్కు కల్పించాలి



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

రాష్ట్రంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ..ఎన్నికల నిర్వాహణ సమయంలో ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా మద్యం, డబ్బు, బహుమతుల పంపిణీపై గట్టి నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, గత ఎన్నికల సమయంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని క్రిటికల్ పోలీంగ్ కేంద్రాల జాబితా సమర్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. జిల్లాలో 18నుంచి 19సంవత్సరాల వయసుగల విద్యార్థిని విద్యార్థుల జాబితా తయారు చేసి ఓటరుగా నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో నూతనంగా ఓటరు నమోదుకు వచ్చిన 1500పైగా దరఖాస్తులలో 80%మేర 18,19సంవత్సరాల వయసు గల వారివని కలెక్టర్ తెలిపారు. మహిళా ఓటర్ల నమోదు జరిగే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈసమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ఆర్డీఓ రమాదేవి, స్వీప్ నోడల్ అధికారి విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పులో బిజెపికి భారీ షాక్

## బిజెపి 33వ డివిజన్ అధ్యక్షులు, నాయకులు బిఆర్ఎస్‌లో చేరికలు

## పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నన్నపునేని

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ తూర్పు నియోజకవర్గ బిజెపికి భారీ షాక్ తగిలింది. సిఎం కేసిఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై 33వ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కొంక భాస్కర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉచ్చంతుల శిరీష, శక్తి కేంద్ర ఇంచార్జ్ ఉచ్చంతుల రాకేష్, బూత్ అధ్యక్షులు వీర్ల వేణు, శ్రీరామోజు ప్రదీప్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉచ్చంతుల లత, బిజెపి మాజీ అధ్యక్షుడు పొనుగోటి రాజుతో పాటు డివిజన్‌లోని 100 మంది యూత్ సభ్యులు, మహిళలు భారీగా బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వాన తాను చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నేడు బిఆర్ఎస్ పార్టీలో చేరిన డివిజన్ అధ్యక్షులతో పాటు బిజెపి వివిధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారిని కండుపులో పెట్టుకొని కాపాడుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. బిజెపి పార్టీని ప్రజలు విశ్వసించే పరిస్థితుల్లో లేరని బిజెపి నాయకత్వాన్ని వారి నాయకులే నమ్మే పరిస్థితి లేదని ఆ పార్టీలో ఉంటే ఎదుగుదల ఉందనే ఆప నమ్మకంతోనే మూకుమ్మడిగా బిఆర్ఎస్‌లో చేరారని ఆయన తెలిపారు. బిజెపి కాంగ్రెస్ పార్టీల పరిస్థితి ఏంటి అనేది ఈ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసని వారిని తిరస్కరించడానికి ప్రజలు కంకనబద్దులై ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ, సుధాకర్, 39వ డివిజన్ కార్పొరేటర్ సిద్ధం రాజు, డివిజన్ అధ్యక్షులు వినయ్, ఎర్రోజు నరేష్, గడ్డం రాజు, దొరమ్ ఆనంద్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# బీఎస్ బిపాస్ నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి

## భవన నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న కమీషనర్ రిజ్వాన్‌భాషాషేక్



ప్రభాతవార్త-పోచమ్మమైదాన్:

టీఎస్ బిపాస్‌లోనే భవన నిర్మాణ అనుమతులు పొంది నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎలాంటి డివియేషన్ లేకుండా నిర్మాణాలు చేపట్టాలని, లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యంగా ఆక్యూపెన్సీ దృవపత్రాల మంజూరు నిమిత్తం భవనాలను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించిన జీడబ్ల్యూఎంసి కమీషనర్ రిజ్వాన్‌బాషాషేక్. శనివారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని టిఎస్ బిపాస్ కింద పలువేల్పుల, కిషన్‌పురా, బాలసముద్రం, కాశిబుగ్గ ప్రాంతాల్లో కమీషనర్ పర్యటించి నిర్మించిన భవనాలను బల్దియా సిబ్బందితో టేప్‌తో కొలతలు వేయించి క్షుణ్ణంగా పర్యవేక్షించారు. కమీషనర్‌తో పాటు సిపి వెంకన్న, టిపివో సుష్మా తదితరులు ఉన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## పాత కొత్త కేసులకు రాజీకుదుర్చుకునే అవకాశం

## వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న

వరంగల్ క్రైం సెప్టెంబర్02 ప్రభాతవార్త:

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సెప్టెంబర్ 2నుండీ 9వరకు నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని పాత కొత్త కేసులకు రాజీకుదుర్చు కోవాలని అవకాశం వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వరంగల్ డివిజన్ ట్రాఫిక్ పరిధిలోని ప్రజలు మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా ట్రాఫిక్ కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం జాతీయ లోక్ ఆధాలాత్ కలిపిస్తుందని అన్నారు. కక్షిదారులు తమ కేసులను సెప్టెంబర్ 2నుండీ 9సాయంకాలం 5గంటల వరకు రాజీ కుదుర్చుకునేలా ఫ్రీ లోక్ అదాలత్ ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ ఫ్రీ లోక్ అదాలత్ లో రాజీపడదగు వాహనాల ఆక్సిడెంట్, ట్రాఫిక్ ఉల్లంఘన ఇతరత్ర క్రిమినల్, సివిల్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ట్రాఫిక్ ఈ ఛాలన్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు మంచి అవకాశం అన్నారు.



జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని పరిష్కరించు కోవాలని అన్నారు.

# బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం : ఎమ్మెల్యే చల్లా

## వంద మందికి పైగా బీఆర్ఎస్‌లో చేరికలు



నడికూడ, ప్రభాతవార్త:

బీఆర్ఎస్‌తోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో నడికూడ మండలం రామక్రిష్టాపూర్ గ్రామంలో బీజేపి, కాంగ్రెస్ పార్టీల నుండి వంద మందికి పైగా గులాబి కండువాలను కప్పుకొని బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం పొంది మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి 2 లక్షలు అందిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అన్నారు. బీజేపి, కాంగ్రెస్ పార్టీలు అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. పార్టీలో చేరిన వారిలో బీజేపి యూత్ అధ్యక్షులు ఏడాకుల కృష్ణమూర్తి, పెద్ది రఘుపతి, గోరంటల రాకేష్, తిరుపతి, కుసు నవీన్, సింగిరెడ్డి వంశీ, నందు, యాత్ర ప్రతాప్, మేడిద విష్ణు, పెండ్లి వంశీ, ప్రవీణ్, ప్రేమేందర్, నవీన్, పెంతల దిలీప్ వీరితో పాటు వంది మంది పైగా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ప్రధాత వైఎస్ఆర్



ఐనవోలు, సెప్టెంబర్02, ప్రభాతవార్త

పేదలకు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అందించిన గొప్ప నాయకుడు దివ ంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్ కొనియాడారు. శనివారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో నేటికీ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జీవించే ఉన్నారన్నారు. ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్మెంట్, 108, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు ఇలా ఎన్నో పథకాలు అందించి ప్రతి ఒక్కరి గుండెలో నిలిచారని కొనియాడారు. కార్య క్రమంలో జిల్లా నాయకులు రూపురెడ్డి, సాయిరెడ్డి, మండల పార్టీప్రధాన కార్యదర్శి కూస చిరంజీవి, మండల అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సమ్మెట రాజు, బిసి సెల్ మండల అధ్యక్షులు రావుల రవికుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రహీంపాషా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాకర సాంబయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, కిసాన్ సెల్‌మండల అధ్యక్షులు గ్యాదరి భాస్కర్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కొత్తూరి ప్రతాప్, మండల నాయకులు కట్కూరి బాబు, తాళ్లపెల్లి వెంకటరమణగౌడ్, బొల్లెపెల్లి సంపత్‌గౌడ్, బరిగెల కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగెల భాస్కర్, గిరక రాజు, గడ్డం సాయిబాబా, గాడుదుల రాములు, మదూరి మల్లేశం, నాయకులు రహీంఖాన్, బుర్ర సతీష్‌గౌడ్, బరిగెల రాజయ్య, యువజన నాయకులు దోమకొండ హరీష్, నెల్లుట్ల ప్రవీణ్, మదూరి చిన్న రాజు, ముస్కు సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడిని కలిసిన మాజీ ఎంపీ పొన్నం

వరంగల్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

ముల్కనూర్ స్వతంత్ర సమరయోధుడు రాజకీయ కురవృద్ధుడు బొజ్జపూరి వెంకటయ్యను మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ప్రైవేటు శుభకార్యానికి హాజరైన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ స్వాతంత్ర సమరయోధుడి వెంకటయ్యను కలిసి స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో పాల్గొనడం తెలంగాణకు ముందు తెలంగాణ తర్వాత కాంగ్రెస్‌న పార్టీ రాజకీయ విషయాలను చర్చించిన అనంతరం వెంకటయ్యను కాంగ్రెస్ కండువతో సత్కరించి మాజీ ఎంపీ పొన్నం ప్రభారక్ వెంకయ్య ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, మాజీ ఉపసర్పంచ్ కటుకూరి రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదరి, చిదురాల స్వరూప, చిదురాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# అందరూ ఓకే చోటకు చేరిన వేళ

భీమదేవరపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ ప్రైవేటు శుబకార్యానికి రాజకీయ ప్రముఖులందరూ ఒకే చోటకు చేరడం శుభ సూచకంగా మారింది. శనివారం ప్రముఖ వ్యాపారవేత్త చంద్రశేఖర్ గుప్తా రైస్ మిల్ పునం ప్రారంభం సందర్భంగా వివిధ పార్టీల రాజకీయ ప్రముఖులైన టిఆర్ఎస్ పార్టీ జడ్పీ చైర్మన్ సుధీర్ జెడ్పిటిసి వంగ రవి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి సిపిఐ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్న పరెడ్డి సురేందర్ రెడ్డి రాజకీయ ప్రముఖులందరూ ఒకే చోటికి చేరి స్నేహపూర్వకంగా కలిసిపోవడంతో వివిధ పార్టీల కార్కకర్తలు కూడా అగ్ర నాయకులు కలిసి స్నేహపూర్వకంగా ఉండడంతో అన్ని రాజకీయ అంశాలను స్నేహపూర్వకంగా చర్చించుకున్నారు అదేవిధంగా ఇది పార్టీల కార్యకర్తలు కూడా స్నేహపూర్వకంగా కలిసిపోవడం కోస మెరుపు.



# రజాకార్ల పోస్టర్ ఆవిష్కరణ

పరకాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాట సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మిస్తోన్న చిత్రం రజాకార్. ఈ సినిమా పోస్టర్‌ను శనివారం, చిత్ర యూనిట్‌తో కలిసి బిజెపి నేతలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 17 నెలల తర్వాత హైదరాబాద్‌కు స్వాతంత్ర్యంం వచ్చిందని అప్పుడు ప్రజలందరు ఏకం కావటంతోనే స్వతంత్ర్యం వచ్చిందన్నారు. ఇస్లాంవేరు, రాజకార్లు వేరు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో ముస్లిం సోదరులు చాలా ముంది ఉన్నారని తెలిపారు. మౌలానా తురేబాబ్‌ఖాన్ వంటి ఎందరో హైదరాబాద్ స్వాంత్ర్యం కోసం పోరాటం చేశారని ఇలాంటి చరిత్ర భావి తరాలకు తెలియాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# జనగామ వార్త

## మహిళా సంక్షేమానికి పెద్దపీట

*పాలకుర్తి, సెప్టెంబరు2 ప్రభాతవార్త :*



సీఎం కేసీఆర్ మనసున్న మహారాజు అని మానవీయ కోణంలోనే ఆయన పరిపాలన కొనసాగిస్తున్నారని, మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, వివోఏలకు గౌరవ వేతనాలు ఇస్తున్నారని సీఎం కేసీఆర్‌కు అండగా నిలిచి ఆయన రుణం తీర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మహిళలకు పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్‌కు వీవోఏల ఆత్మీయ కృతజ్ఞత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు.

**- బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు..:**

మండలంలోని ఎల్లరాయిని తొర్రూరు గ్రామానికిచెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంత్రి దయాకర్‌రావు సమక్షంలోశనివారం బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, మంత్రి దయాకర్‌రావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చిలువేరుపెద్దపెంటయ్య, పసులాది ఎల్లయ్య, చిలువేరు చిన్న భిక్షపతి, సంగి భాస్కర్, పసులాది కుమార్, పసులాది బాబు, చిలువేరు ఉదీర్, ఎండి.చాంద్‌పాషా, ఎండి.ఇమామ్‌సాబ్, సలీంపాషాతోపాటు తదితరులు ఉన్నారు.

## ఓటరు నమోదు పోలింగ్ కేంద్రాల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్

*పాలకుర్తి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :*



రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, జాయింట్ ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌లు రాష్ట్ర ఎన్నికల కార్యాలయం హైదరబాద్ నుంచి ఓటర్‌జాబితా సవరణలు, ఓటరు నమోదు పోలింగ్ కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో శనివారం పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయంలో నుంచి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, సుహాసిని, స్వీఫ్ నోడల్ అధికారి వినోద్‌కుమార్, ఈఆర్ఓస్ స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ, రాంమూరినత, మురళీకృష్ణ,సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాడెమోసిన ఎమ్మెల్యే రాజయ్య

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :*



మండలం లోని రాఘవాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యేకు ఆప్తులు గంగుల వాసుదేవరెడ్డి మరణించగా శనివారం ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య వాసుదేవరెడ్డి ఇంటిని సందర్శించి వాసుదేవరెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

*జనగామ టౌన్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త*

జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకోసం సీఎంగా వైఎస్ఆర్ చేపట్టిన పథకాలు చిరస్మరణీయమైనవని, అందుకే ఆయనకు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారని అన్నారు. పేద కుటుంబాలకు నాణ్యమైన వైద్యం అందేలా ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, రైతులకు అండగా నిలిచి అనేక సాగునీటి ప్రాజెక్టులతోపాటు ఫీజు రియంబర్స్‌మెంట్ పథకం, ఇందిరమ్మ ఇళ్లపథకం సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు చారబుడ్ల దయాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి, ఉడుత రవియాదవ్, మేడ శ్రీనివాస్, బనుక శివరాజ్‌యాదవ్, మండల సీనియర్‌నాయకులు లింగాల నర్సిరెడ్డి, ఎంపీటీసీ బాలరాజు, దూడల సిద్దయ్య, సిద్దిరాములు, బొట్ల నర్సింగరావు, కౌన్సిలర్లు వంగాల కళ్యాణి, రామగళ్ల అరుణ, మంత్రి సుమలత, బాల్దె కమలమ్మ, సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, పట్టూరి శ్రీనివాస్, బండారు శ్రీనివాస్, జాయమల్లేశ్, వేముల మల్లేశ్, బీరప్ప, సత్యనారాయణ, కడారు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



**-స్టేషన్‌ఘన్‌పూర్‌లో..:** డివిజన్‌కేంద్రంలో దివంగత సీఎం డాక్టర్ వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సతీష్ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్ఆర్ ప్రజలకు చేసిన అభివృద్ధి పనులు, పథకాలను కొనియాడారు. కార్యక్రమంలో కుంభం ఉపేందర్, జంపాల శ్రీనివాస్, పొన్నశేఖర్, పొన్నమధు, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వైఎస్ఆర్ టీపీ జిల్లా యూత్ అధ్యక్షులు ఊరడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్‌కేంద్రంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఉన్నతశ్రేణి కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బత్తిని కిరణ్‌కుమార్, సాంబరాజు శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

**-జఫర్‌గడ్‌లో..:** మండలకేంద్రంలో స్వర్గీయ వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా తాటికాయల రాజేందర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొల్లూరి నర్సయ్య, మంచాల రాజు, మంచాల భిక్షపతి, తాటికాయల పెంటయ్య, బొడ్డు ఎల్లయ్య, కుంటాల ఎల్లయ్య పాల్గొన్నారు.

**-దేవరుప్పులలో..:** మండలంలోని సీతారాంపురం గ్రామంలోని ప్రేమసదన్ అనాథ వృద్ధా శరనాలయంలో వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి ఆధ్వర్యంలో వృద్ధులకు అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మహానేత ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించిన గొప్పనాయకుడు వైఎస్ఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో కొడకండ్ల మండల అధ్యక్షుడు గుగులోతు వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**-తరిగొప్పులలో..:** మండలకేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో దివంగత సీఎం వైఎస్ఆర్ వర్ధంతిని మండల వైఎస్ఆర్ టీపీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పార్టీ సీనియర్ నాయకులు తలకొక్కుల రవి, అంజిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఎర్రవెల్లి బాలయ్య, కోశాధికారి భూస నరసింహులు, కార్యదర్శి భాస్కర్, వెంకట్‌రెడ్డి, శామ్‌సన్ పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణం

*చిల్పూర్, సెప్టెంబరు2 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలం వెంకన్న సన్నిధిలో వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా శనివారం శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారకళ్యాణాన్ని అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి తరలివచ్చిన భక్తులు కళ్యాణాన్ని కన్నుల పండువగా తిలకించారు. స్వామివారి కళ్యాణం అనంతరం జనగామ వాస్తవ్యులు పజ్జూరి రవీందర్-అరుణ, లక్ష్మణ్ బుక్క అజయ్‌కుమార్, సాహితి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, విశాల్,రాజశేఖర్ పాల్గొన్నారు.

## అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

*బచ్చన్నపేట, సెప్టెంబరు2 ప్రభాతవార్త :*

పద్దేనిమిదేళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల ఓటు నమోదు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నాటికి అర్హత కలిగిన వారందరు ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రతీ గ్రామంలో బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని వారివద్ద అవసరం ఉన్న సర్టిఫికెట్లను అందించి ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఓటరు నమోదు స్పెషల్‌డ్రైవ్ నడుస్తుందని, ఆయా గ్రామాల యువత దీనిని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు భగత్‌రెడ్డి, ఆంధ్రయ్య, ఆయా గ్రామాల బీఎల్ఓలు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి భక్తులకు మహా అన్నదానం

*జఫర్‌గడ్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :*



శ్రావణమాస ంలో జఫర్గడ్ వేల్పుగొండ గుట్టపై దేవున్ని దర్శించుకు నేందుకు వస్తున్న భక్తుల సౌకర్యార్థం స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని భక్తులనుంచి చక్కటి స్పందన లభిస్తుందని భోజన నిర్వాహణ కమిటీ అధ్యక్షులు చిట్టిమళ్ల కృష్ణమూర్తి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పురాతనం గల దేవాలయంలో భక్తులకు ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీసం ఉచిత అన్నదానం ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మూడవ శనివారం వేయి మంది భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నారని అదేవిధంగా జెన్కోచీఫ్ ఇంజనీర్ టి.నారాయణ, రామడుగు ఆనందం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆరనయవైశ్య సంఘం నాయకులు బోనగిరి నాగరాజు, పాలకుర్తి రాజన్న దాంశెట్టి రామయ్య, బోనగిరి శ్రావణ్‌కుమార్, దొడ్డరమేష్, పూర్ణచందర్, హరిశంకర్, గందె సీతారాములు, చిన్న సోమేశ్వర్, వేణుగోపాల్, సుధీర్, సీతారామయ్య, మహిళలు కమల, శ్రావ్య, అనిత, అంబిక, సమత పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :*

మండలంలోని తాటికొండ గ్రామంలోని 12వ వార్డులో నివశిస్తున్న ఉమ్మగోని భిక్షపతి(55) అనారోగ్య కారణాలతో మృతిచెందారు. ఈసందర్భంగా వైఎస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి శనివారం భిక్షపతి పార్థీవ దేహంపై పూలమాలవేసి నివాళులర్పిచారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి తక్షణ ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంత్రికి శ్రీసీతారామచంద్రస్వామి వెండివిగ్రహాలు అందించిన బబ్బూరి శ్రీకాంత్ దంపతులు

దేవరుప్పుల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త : వల్మిడిలో ఈనెల 4వ తేదీన సీఎం కేసీఆర్, చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా తలపెట్టిన శ్రీ సీతారామచంద్రులస్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవం విగ్రహ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా గుడి ఆలయంలో ప్రతిష్ఠించే సీతారామచంద్రస్వాముల వెండి విగ్రహాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలతో జైపూర్‌లో వెండితో తయారు చేయించిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి విగ్రహాలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు శనివారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో పార్టీ జిల్లా యువజన నాయకులు, సామాజిక వేత్త బబ్బూరి రమ-శ్రీకాంత్‌గౌడ్ దంపతులు అందచేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకారం అందించి భక్తిభావంతో శ్రీసీతారామచంద్రస్వామి వెండివిగ్రహాలు



బహుకరించిన బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ దంపతులకు స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షులు తీగల దయాకర్, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న, పార్టీప్రధాన కార్యదర్శి చింతరవి, మండలపార్టీ ఉపాధ్యక్షు డు నల్ల ఉమేష్, భిక్షపతి, కోతి ప్రవీన్, తీగల సత్తయ్య, రాములు, వెంకటేష్, శ్రీనివాస్‌శర్మ, చంద్రగిరి సంపత్, శ్రీకాంత్, సపత్, శ్రీనివాస్, శ్రీశైలం, ఉపేందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ

**- అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే**

**- వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి రవీందర్ ఉత్తమ్‌రావు దల్వి**

పాలకుర్తి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :



తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీ లోపాయికారి ఒప్పందంతో ప్రజలను మోసం చేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు ఓట్లతో బుద్ధిచెప్పాలని వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి రవీందర్ ఉత్తమ్‌రావు దల్వి అన్నారు. శనివారం మండలకేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఏఐసీసీ అబ్జర్‌వైజర్ రవీంద్ర ఉత్తమరావు దల్వి, అతిథులుగా ఏఐసీసీ వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి శోభారాణి, వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, పీసీసీ అధికార ప్రతినిధి ఎండి. రియాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, స్వర్ణ, మాజీ జిల్ల అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. దేశంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల ఇవ్వకుండా మోసం చేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యనాయక్, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కృష్ణమూర్తి, సురేష్, రాంరెడ్డి, ప్రభాకర్, నిరంజన్‌రెడ్డి, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా సంక్షేమాధికారిగా నాగేశ్వర రావు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంక్షేమాధికారిగా నాగేశ్వర్ రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా కొనిజెర్ల తహశీల్దార్‌గా తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన ఆయన పదోన్నతిపై డిప్యూటీ కలెక్టర్ హోదా రాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంక్షేమాధికారిగా బదిలీ అయ్యారు. ఆయన గతంలో భూపాలపల్లి, భద్రాచలం, కొత్తగూడెం తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించారు.

## షీటీమ్స్‌తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్**

**-విద్యాసంస్థలు, రద్దీ ప్రదేశాల్లో షీటీమ్స్‌తో నిరంతరం నిఘా**

**-పని ప్రదేశాల్లో, కార్యాలయాల్లో వేధింపులకు గురైన ధైర్యంగా ఫిర్యాదు చేయాలి**

**-జిల్లా షీటీమ్ నంబర్ 8712658162 లేదా 100కు ఫిర్యాదు చేయాలి**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



షీటీమ్స్ పోలీసులు మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా కల్పిస్తున్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ తెలిపారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పని ప్రదేశాల్లో లైంగిక వేదింపులు జరిగితే ఫిర్యాదు సంబంధిత పోస్టర్లను ఎస్పీ ఆవిష్కరించారు. ఆగష్టు నెలలో షీటీమ్ పోలీసులకు అందిన 6ఫిర్యాదుల వివరాలను వెల్లడించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..జిల్లాలో ఉన్న షీటీమ్స్ బృందాలు ప్రభుత్వ, ప్రైవేట్ కళశాలల్లో, పాఠశాలల్లో విద్యార్థులకు షీటీమ్స్ యొక్క ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహలు దాని యొక్క పరిణామాల గురించి, ఈవ్‌టీజింగ్, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాలు, సోషల్ మీబియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, డయల్100ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి వివరిస్తూ, నిత్యం అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ రామోజు రమేష్, సిడబ్ల్యుసీ ఛైర్మన్ అనిల్ చందర్ రావు, ఇన్స్‌పెక్టర్ అజయ్, డిపిఓ ఏఓ ఫర్జాన, డిపిఓ సూపరిండెంట్ సోఫియా సుల్తాన, ఎస్ఐలు సంధ్యారాణి, శ్రీలత, సఖి సిప గాయత్రి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు రూరల్, సెప్టెంబర్02, ప్రభాతవార్త




ఆరోగ్య శిభిరాలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని చర్లపాలెం సర్పంచ్ సట్ల నాగలక్ష్మి తెలిపారు. శనివారం మండలంలోని చర్లపాలెం గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్యశిభిరాన్ని ఏర్పాటు చేసి బిపి, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం లేదని శారీరక శ్రమ లేకపోవడం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నిఖిల్, సిబ్బంది స్వరాజ్యం, కృష్ణవేణి, సుభాష్, మోయిన్‌పాషా, రాజేష్, సెంటర్ మేనేజర్ రమ, కోఆర్డినేటర్ మద్దెల రమ, ప్రతినిధులు శైలజ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో మోసం చేస్తున్న కేసీఆర్

తొర్రూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాల పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాలను మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ యాకమల్లు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ దళిత, బీసీ, మైనార్టీ, క్రిస్టియన్ బంధు పేర్లతో పథకాలను ప్రవేశ పెట్టి కులాల మధ్య గొడవలు సృష్టిస్తు గెలుపే లక్ష్యంగా మతాలను విభజిస్తున్నారని విమర్శించారు. పాలకుర్తి నియోజక వర్గంలో గత ఎమ్మెల్యేలు చేసిన అభివృద్ధి తప్ప మంత్రి దయాకర్ రావు ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. తొర్రూరు మున్సిపాలిటిలో 16 వార్డుల్లో ఏ ఒక్క వార్డు కూడా అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మా సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

## పోరాటాల గడ్డను జిల్లా చేయకపోవడం బాధాకరం

**- బిజెపి నేతలు**

పరకాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

పరకాల పోరాటాల గడ్డను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని బిజెపి నేతలు విచారం వ్యక్తం చేశారు. శనివారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ నాయకులు నివాళ్లర్పించారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి కాంటెస్ట్ అభ్యర్థి పెసరు విజయ్‌చందర్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తదితరులు మాట్లాడారు. స్వేచ్ఛ స్వాతంత్ర్యం కాంక్షిస్తూ మువ్వెన్నల జెండా చేత భూమి వరదలా వచ్చిన జరంపై రజాకార్లు తూటాల వర్షం కురిసించారన్నారు. అది సెప్టెంబర్ 2వ తేది పరకాల జనం మరిచిపోని జ్ఞాపక చిహ్నం అది అన్నారు. ఈ కార్యక్రమంలో డా. సిరంగి సంతోష్‌కుమార్, కాచం గురుప్రసాద్, గజ్జ సత్యనారాయణరావు, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్‌లాల్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు బూసాని సోమరాజు, బిజెవైఎం అధికార ప్రతినిధి కట్టగాని శ్రీకాంత్, పట్టణ కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ఆకుల రాంబాబు, సీనియర్ నాయకులు దుబాసి వెంకటస్వామి, చందుపట్ల చిన్న జంగారెడ్డి, మారేడుకొండ భాస్కరాచారి, నాగెల్లి రంజిత్, సుమంత్, మెంతుల సురేష్, కొడెపాక సాయి, రాజేశ్వరరావు బొచ్చు వరప్రసాద్, బండారి కృష్ణ బలభద్ర రాజు, ఆర్‌పి. సంగీత, కానుగుల గోపి తదితరులు పాల్గొన్నారు.




# ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంకు హాజరు కావాలి

భూపాలపల్లి, సెప్టెంబర్02, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంకు హాజరు కావాలని కోరుతూ మున్సిపాలిటి పరిధిలోని క్రిష్ణాకాలనీ 6వ వార్డులో శనివారం బిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్ ఆద్వర్యంలో ఆహ్వాన పత్రికలను అందజేశారు. మంజూర్‌నగర్‌లో భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి లోక కళ్యాణం కోసం నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఈనెల 5 నుండి 8 వరకు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంకు కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా



ఓటరు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వార్డు కౌన్సిలర్ ఎడ్ల మౌనికశ్రీనివాస్, వార్డు అద్యక్షులు గొడిసెల మధుకర్‌రెడ్డి, 13వ వార్డు కౌన్సిలర్ మంగళంపల్లి తిరుపతి, జిల్లా నాయకులు తాటి అశోక్, లక్ష్మారెడ్డి, నేరేట్ల కమల, శంకర్‌లాల్, నరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మరుపులేని మహానేత వైఎస్సార్

భూపాలపల్లి, సెప్టెంబర్02, ప్రభాతవార్త



దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్సార్ తెలంగాణ పార్టీ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అప్పం కిషన్ మాట్లాడుతూ వైఎస్సార్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు. భూపాలపల్లి జిల్లాకు అనేక సంక్షేమ పథకాలను విడుదల చేయటం జరిగిందని, రాజన్న రాజ్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## డిగ్రీ కాలేజిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

భూపాలపల్లి, సెప్టెంబర్02, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం దాతలు నూకల శ్రీనివాసరావు హరిత రూ. 1 లక్ష, చెన్నూరి మధుకర్ రమాదేవి రూ. 51116, చిటికనేని ప్రకాష్‌రావు స్వరూప రూ. 50116, ఎనగంటి శంకర్‌రెడ్డి పద్మ రూ. 50116, మందల లావణ్య విద్యాసాగర్‌రెడ్డి రూ. 50 వేలు, కసూరి సంపత్ సరిత రూ. 10 వేలు, బండి వెంకటేశం నాగమణి రూ. 10 వేల విరాళంను ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డికి అందజేశారు.

## తీన్మార్ మల్లన్న టీంలో చేరిన యువత

భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్02, ప్రభాతవార్త

భూపాలపల్లి రూరల్ మండలం నాగారం గ్రామంలో శనివారం తీన్మార్ మల్లన్న టీంలో జిల్లా అద్యక్షుడు రవి పటేల్ ఆద్వర్యంలో యువత పెద్ద ఎత్తున చేరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న టీం అభ్యర్థిగా పోటీ చేస్తున్న రవి పటేల్ మద్దతుగా నిలుస్తామని ప్రకటించారు. అనంతరం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ నియోజక వర్గంలో గడపగడపకు వెళ్లి గెలిపించాలని కోరటం జరుగుతుందన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే రవి పటేల్‌ను అత్యదిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రవి పటేల్ సమక్షంలో యువత చేరిన వారిలో సంతోష్, అరుణ్, సమ్మయ్య, రంజిత్, రవి, చందు, బన్నీ, తిరుపతి, విష్ణు, చంద్రన్న తదితరులు చేరారు.



## రాష్ట్ర స్థాయి క్రీడ పాఠశాల ఎంపిక ఫలితాలు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట విడుదల చేసిన రాష్ట్ర స్థాయి క్రీడ పాఠశాల ప్రవేశ ఫలితాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి మొత్తం 4వ, 5వ తరగతులకి 7మంది బాలబాలికలు ఎంపిక అయినట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి బుర్ర సునీత శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. 4వ తతరగతి విద్యార్థులు డి.చందన(గణపురం మండలం), ఎల్.చరణ్ తేజ(మహముత్తారం మండలం), టి.అనిల్ కుమార్ (కాటారం మండలం), పి.శశ్వంత్(మహదేవపూర్) 5వ తరగతి విద్యార్థులు జి.రిషిత్ రెడ్డి(భూపాలపల్లి), జె.విశ్వతేజ(మొగుళ్లపల్లి, ఎన్.సాత్విక్(రేగొండ), 4వ తరగతికి సెలక్ట్ అయిన విద్యార్థులు రేపు సోమవారం హైదరాబాద్‌లోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ నందు జరిగే కౌన్సిలింగ్‌కి హజరు కావలని తెలిపారు. 5వ తరగతికి సెలక్ట్ అయిన విద్యార్థులు 5వ తేదీన హైదరాబాద్‌లోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ నందు జరిగే కౌన్సిలింగ్‌కి హజరు కావాలని తెలిపారు.

## మీ సేవ కేంద్రం కోసం దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నూతనంగా ఏర్పడిన కొత్తపల్లిగోరి మండలంలో నూతనంగా మీ సేవ కేంద్రం ఏర్పాటు కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) కె.వెంకటేశ్వర్లు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. రిజర్వేషన్ జనరల్ అభ్యర్థులు అని తెలిపారు. అభ్యర్థులు స్థానికులై, కంప్యూటర్ పరిజ్ఞానం(పిజిడిసిఏ ఉన్న వారికి ప్రాధాన్యత) కలిగి ఉండాలని తెలిపారు. 18సంవత్సరాల నుండి 35సంవత్సరాల వయస్సులై ఉండాలని, మీసేవ కేంద్రం ఏర్పాటుకు కావల్సిన మౌళిక సదుపాయాల కల్పనకై పెటుట్బడి పెట్టేందుకు ఆర్థిక స్థోమత కలిగి ఉండాలన్నారు. డిగ్రీ/ఆపై విద్యార్హతలు కలిగి ఉండాలని తెలిపారు. కావున అర్జీదారులు నిర్ణీత దరఖాస్తు నమూనాను తహశీల్దార్ కార్యాలయంలో పొంది అర్జీదారులు దరఖాస్తుతో పాటు గెజిటెడ్ అధికారి ద్వారా ధృవీకరించబడిన పైన పేర్కొన్న అర్హతలకు సంబంధించిన సంబంధిత జిరాక్స్ ధృవపత్రాలను సంబంధిత తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అనంతరం వీరికి అవసరం మేరకు రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించి తగు అభ్యర్థిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. కావున ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 9వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పరీక్ష తేదీని, ఇంటర్వ్యూ తేదీలను తదుపరి తెలుపడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా జనసేనా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రముఖ సినీ నటుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉమ్మడి జిల్లా యువజన ఉపాధ్యాక్షులు సిద్దం రవి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని హెచ్ఎంఆర్‌డీఎస్‌లో అన్నదానం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు పెన్సిళ్లు, బుక్కులు అందించారు. ఈ సందర్భంగా సిద్దం రవి మాట్లాడారు. అలుపెరగని పోరాటం చేస్తున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులతో పాటు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## రెండవ ఏఎన్ఎంల భిక్షాటన కార్యక్రమం

భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రెండవ ఏఎన్ఎంలు భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టి శనివారం నిరసన వ్యక్తం చేశారు.తమను రెగ్యులరైజ్డ్ చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తుంటే.. మరోవైపు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వడం దారుణమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ మండిపడ్డారు. రెగ్యులరైజ్డ్ చేయాలని ప్రభుత్వానికి కోరితే.. తమ వద్ద డబ్బులు లేవంటూ చేతులు ఎత్తేసే దోరణి ప్రభుత్వం అవలంభిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం తీరును నిరసిస్తూ భిక్షాటన చేసి వచ్చిన డబ్బులను ప్రభుత్వానికి పంపిస్తామని స్పష్టం చేశారు. ఇకనైన ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడి వెంటనే రెండవ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్డ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రెండవ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఆలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

పెద్దవంగర, సెప్టెంబర్02, ప్రభాతవార్త

వల్మిడి సీతారామచంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపిపి ఈదురి రాజేశ్వరి కోరారు. శనివారం మండలంలోని చిట్యాల గ్రామంలో స్థానిక సర్పంచ్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు ఈదురి ఐలయ్యతో కలసి వల్మిడి దేవస్థాన చైతన్య రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 4న పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో నిర్మించిన రామాలయాన్ని సిఎం కేసీఆర్, చిన్నజీయర్‌స్వామి, మంత్రి హరీష్‌రావులచే ప్రారంభించనున్నందున భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలన్నారు. అనంతరం రథాన్ని ఇంటింటికి తిప్పి బొట్టుపెట్టి ఆహ్వానిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపి సుధాకర్, విఓఏలు రాయిపెల్లి మమత, అయ్యోరు మమత, ఉపసర్పంచ్ లచ్చుమ్మ, రమేష్, వార్డు సభ్యులు రాపోలు అన్నపూర్ణ, ఆవుల వసంతకొమురెల్లి, గుంటుక కుమారస్వామి, మొగులగాని హరీష్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లపు పరమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల మనసులు గెలిచిన వైఎస్సార్

మహబూబాబాద్, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల మనసులు గెలిచిన అపర భగీరధుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కేంద్ర మాజీమంత్రి పోరిక బలరాంనాయక్ అన్నారు. శనివారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ సమీపంలో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రచ్చబండ కొరకు హెలికాప్టర్‌లో వెళుతూ నల్లమల్ల అడవుల్లో వర్షం కారణంగా మబ్బులు కమ్ముకోవడంతో ప్రతికూల వాతావరణంలో హెలికాప్టర్ కుప్పకూలింది. దీంతో హెలికాప్టర్‌లో ఉన్న వైఎస్సార్‌తోపాటు మరికొంతమంది అక్కడికక్కడే మరణించారు. విషాద వార్త తెలుసుకున్న రాష్ట్ర ప్రజలు ఒక్క సారిగా గుండెపోటుతో వందలాది మంది మరణించారని ఒక వ్యక్తి కోసం అంత మంది మరణించడం మేము ఎప్పుడూ చూడలేదన్నారు. ముఖ్యమంత్రి అయి ప్రమాణీస్వీకారం మొదటి సంతకం రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్ తదితర రైతు ఉపయోగకర పథకాలపై సంతకం చేసిన మహనీయుడని కొనియాడారు. పేదలకు



ఉచిత వైద్యం అందాలనే సంకల్పంతో ఆరోగ్యశ్రీ ద్వారా కార్పోరేట్ వైద్యాన్ని అందించారన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదుకునేలా ఫీజు రియంబర్స్‌మెంట్ ప్రకటించి ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషిచేశాడన్నారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మండుటెండలను లెక్కచేయకుండా పాదయాత్ర ద్వారా ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని ప్రజలతో మమేకమై వందల కిలోమీటర్ల పాదయాత్ర చేసి వారి అవసరాలను గుర్తించి అధికారంలోకి రాగానే వారికి ఉపయోగపడే అనేక ప్రజాసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడని అన్నారు. శత్రువును సైతం దగ్గరకు తీసుకొని పలకరించేవాడని, ముఖ్యమంత్రి కంటే ముందు అనేక శాఖలల్లో మంత్రిగా పనిచేశారన్నారు. పోటి చేయడం ప్రారంభించినప్పటి నుండి మరణించే వరకు ఓటమి ఎరుగని ప్రజానాయకుడిగా చరిత్ర సృష్టించిన మహానుభావుడని అన్నారు. ఆనాటి టిడిపి పాలనలో ప్రజలు విసిగిపోవడాన్ని చూసి చలించిపోయి అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరి కష్టసుఖాలు తీర్చే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలన్ని కొనసాగిస్తామన్నారు. వైఎస్సార్ ఆశయసాధనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని బలరాంనాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గణపురం అంజయ్య, జిల్లా మహిళ అధ్యక్షురాలు నునావత్ రాధ, తోట వెంకన్న, వంశినాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి అరుణ్, రియాజన్, ప్రసాద్‌నాయక్, తిప్పర్తి శ్రీధర్, లక్ష్మినారాయణ, ప్రణయ్, శ్రీనివాస్‌యాదవ్, యాకుబ్‌పాషా, భూక్య శ్రీనివాస్, నరేష్, రాజవర్ధన్‌రెడ్డి, విజయలక్ష్మి, హుస్సెన్, రామ్‌కుమార్, ఉపేందర్, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## మైనార్టీ టిచర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్, సెప్టెంబర్02, ప్రభాతవార్త

మైనార్టీ సంక్షేమశాఖ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలల్లో ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదికన టీచర్‌పోస్టులను భర్తీ చేయుటకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. జిల్లాలో పి.జి.టి ఇంగ్లీష్‌కు జనరల్ అభ్యర్థులు, డోర్నకల్ నందు మైనార్టీ గురుకుల పాఠశాల పి.జి.టి ఇంగ్లీష్, జూనియర్ కళాశాలలో డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు స్త్రీలు మాత్రమే అర్హులుగా సంబందిత సబ్జెక్టుల్లో పి.జి, బి.ఈ.డితో మూడు సంవత్సరాల టీచింగ్ అనుభవం, ఏదైనా డిగ్రీ, పి.జి.డి.సి.ఏ అర్హత కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు మహబూబాబాద్ జిల్లా నివాసులై ఉండాలని, అసక్తిగల అభ్యర్థులు తమ పూర్తి బయోడెటాతోపాటు జీరాక్స్ పత్రాలతో టిఎంఆర్ఈఐఎస్ సొసైటి హైద్రాబాద్ నందు డిమోకు హాజరుకావాలని తెలిపారు. ఈ నెల 4నుండి 9వ తేదీ వరకు ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు పెర్కొన్నారు. పూర్తి వివరాలకు 7396691373, 9885983942 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## గొడవలు వద్దు.. రాజీలు ముద్దు

మరిపెడ, సెప్టెంబర్02, ప్రభాతవార్త



ప్రజలు గొడవలు పెట్టుకోవద్దని, రాజీలు పడడమే మేలు అని మరిపెడ సిఐ రాజు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని సిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 1 నుండి 9వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాత కేసులను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం లోక్‌అదాలత్‌లు ప్రవేశపెట్టిందన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ సంబందించిన కేసులు కాంప్రమైజ్ చేసుకొని కేసులను కొట్టివేయడం జరుగుతుందన్నారు. దీనికొరకు పిర్యాదుదారుడు, నేరస్థులు తమ ఆధార్‌కార్డు తీసుకొని తొర్రూరు కోర్టుకు హాజరుకావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కేసులను కొట్టివేయించుకొని కొత్త జీవితాన్ని ప్రారంభించాలని వారు ఆకాంక్షించారు. ఆయన వెంట సిఐలు పవన్‌కుమార్, జినత్‌కుమార్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పిని కలసిన పబ్లిక్‌ప్రాసిక్యూటర్



మహబూబాబాద్, సెప్టెంబర్02, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలకమారి వెంకటేశ్వర్లు శనివారం జిల్లా నూతన ఎస్పి జి.చంద్రమోహన్‌ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.

## బోధన పద్దతులను తరగతి గదిలో అమలు పరుచాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్02, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు బోధన పద్ధతులను తరగతి గదిలో అమలుపరిచి విద్యార్థులను తీర్చిదిద్దాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. శనివారం జిల్లాస్థాయి ఉన్నతి సాంఘిక శాస్త్ర శిక్షణ కేంద్రాన్ని సందర్శించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నతి శిక్షణలో ఉపాధ్యాయులు నేర్చుకున్న అంశాలను తరగతిగదిలో విద్యార్థులకు నేర్పించాలన్నారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి లక్ష్యసాధనకై సంసిద్దత పరుచాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ అజాద్ చంద్రశేఖర్, ఎంఈవో పూల్‌సింగ్, మధు, సుధాకర్, ఆర్‌పిలు వీరయ్య, మహబూబ్‌అలీ, శ్రీశైలం, రమేష్, ఏడు మండలాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జేమ్స్ వర్ధంతిసభను జయప్రదం చేయాలి



బయ్యారం, సెప్టెంబర్02, ప్రభాతవార్త

దోపిడి,అణిచివేతలకు వ్యతిరేకంగా తుదిశ్వాస వరకు పోరాడి అసువులు బాసిన ప్రతిఘటన కేంద్రకమిటీ కార్యదర్శి, ఇప్టు జాతీయ కన్వీనర్ కదిరికోట జెమ్స్ ప్రథమవర్ధంతి సభను జయప్రదం చేయాలని తెలంగాణ రైతుకూలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె సైదులు పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలో జేమ్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ నెల 7న కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో జరిగే జెమ్స్ వర్ధంతి సభకు అధికసంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేయాలన్నారు. తక్షణ కర్తవ్యంగా దేశంలో మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడే శక్తులతో కలసి సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ షావలి, మల్లేష్, పిఓడబ్ల్యూ విముక్తి కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కృషిచేయాలి



మహబూబాబాద్, సెప్టెంబర్02, ప్రభాతవార్త

మహబూబాబాద్ సబ్‌డివిజన్‌లోని అన్ని పోలీస్‌స్టేషన్‌ల అధికారులు ఈ నెల 9న జిల్లాకోర్టులో జరిగే లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కృషిచేయాలని డిఎస్పి తీర్థాల సత్యనారాయణ అన్నారు. శనివారం టౌన్‌పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ అధికారులతో సమీక్షిస్తూ.. విచారణలో ఉన్న ఎన్‌బి డబ్ల్యూ, అలాగే పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో టౌన్‌సీఐ సతీష్, రూరల్ సీఐ రమేష్, డోర్నకల్ సిఐ ఉపేందర్‌రావు, బయ్యారం సిఐ భాస్కరరావు, కోర్టు డ్యూటి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఎర్త్ లీడర్స్‌పై అవగాహన



సీరోలు, సెప్టెంబర్02, ప్రభాతవార్త

మండలంలోని కాంపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యంగ్ ఎర్త్ లీడర్స్‌పై విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.లక్ష్మినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణ కాలుష్యం, మార్పులు, అడవుల నరికివేత, తదితర కారణాల వలన భూగ్రహం వివిధ సవాళ్లను ఎదుర్కొంటుందని తద్వారా పర్యావరణ సమతూల్యత దెబ్బతింటుందని యువత, విద్యార్థిని విద్యార్థులు పర్యావరణ సమస్యల నుండి భూమిని కాపాడాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్త్‌క్లబ్ ఇంచార్జ్ ఉపాధ్యాయులు కృష్ణాకర్, ఉపాధ్యాయులు బిక్షం, శంకర్, శాంతకుమారి, ప్రసాద్, వజ్రకుమారి, సోమేశ్వర్, నూర్జహాన్, రాణి, సిఆర్‌పి నవీన్‌కుమార్ ఓంప్రకాష్,సర్వేశ్ పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులకు అనుమతులు ఇవ్వండి

టేకులపల్లి,ప్రభాతవార్త:

మండలంలోని పెట్రాంచెలక నుండి బోడు వైపు కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులకు ఫారెస్టు అధికారులు అనుమతులు ఇవ్వాలని పలు గ్రామాలకు చెందిన ప్రజలు శనివారం తెలిపారు. బోడు పరిసర ప్రాంత ప్రజల ఆధ్వర్యంలో పెట్రాంచెలక నుండి మర్రిగూడెం వరకు గత నాలుగు సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వం 2వే రోడ్డు నిర్మించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కారేపల్లితండా నుండి రామకృష్ణపూరం వరకు ఫారెస్టు అధికారుల అనుమతితో రోడ్డు నిర్మించడం జరిగిందని, మిగతా ప్రదేశాలలో రోడ్డు వేయుటకు కారేపల్లి నుండి పెట్రాంచెలక, రామకృష్ణపూరం నుండి మర్రిగూడెం క్రాస్ రోడ్డు వరకు ఫారెస్టు అధికారులు అనుమతులు లేక రహదారుల నిర్మాణం జరగడం లేదని, దీని వలన ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని రోడ్డు నిర్మాణ పనులకు అనుమతులు ఇవ్వాలని ఇక్కడి ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో ఎట్టి నరసింహారావు, చిలువేరు చంద్రశేఖర్, సత్యం, అనిల్ సమ్మయ్య, ఉపేందర్, సురేష్, తిరుమల, వీరాలక్ష్మి, భూషమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ శ్రామికుడు వైఎస్సార్

నెల్లికుదురు,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త

సంక్షేమపథకాలు అంటే గుర్తుకొచ్చేది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి. బడుగు, బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇండ్లతో గూడునిచ్చి, పెన్షన్‌లతో ఆకలితీర్చిన జనం గుండెల్లో చరగని ముద్రవేసుకున్న మహానీయుడు స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెటిన్ట ఆరోగ్యశ్రీ ఎందరికో పునర్జమ్మ ఇచ్చిందని,అందుకే ఆయన ప్రజల హృదయాల్లో జననేతగా,మహానేతగా ముద్రించబడ్డారన్నారు. చెదరని చిరునవ్వుతో ప్రతి పేదవాడిని పలుకరి ంచే రాజన్నకుటుంబ సభ్యులు,అభిమానులు,పార్టీ కార్యకర్తలను శోఖసముద్రంలో ముంచుతూ తిరిగికానరానీ లోకాలకు వెళ్ళిపోయారు.వెళ్ళిపోయి సంవత్సరాలు గడిచిన ఆయన చిరునవ్వు ప్రజల్లో పదిలంగానే ఉన్నారన్నారు.తాను ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో ఎంతో నిజాయితిగా, నిబద్దతతో కృషి చేసిన వ్యక్తి వైఎస్సార్.పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం కల అనుకుంటే దాన్నిసైతం అరోగ్యశ్రీలో చేర్చి పేదప్రజలకు అందించి వారి కళలను సాకారం చేశారన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు,కొనలేమని భావించిన సరస్వతి పుత్రులకు పీజు రియంబర్సుమెంట్ వరం కల్పించిన ఘనుడు వైఎస్సార్.నిరుపేద ముస్లీం యువతి,యువకులకు విద్యా ఉద్యోగ



అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించి విప్లవాత్మక మార్పులును తీసుకోచ్చిన వ్యక్తి వైఎస్సార్.పండుటాకులకు పింఛన్ ఇచ్చి వాకి ఆకలి తీర్చారు.తినే అన్నం మెతుకుల్లో ఆయన సృష్టించిన ఇందిరమ్మ ఇండ్లలోను,తమకు పునర్జన్మ ప్రసాధించిన రాజశేఖరుడిని తలచుకుని కన్నీళ్ళుపెడ్డుకుట్టుకున్నారు.జనం కష్టసుఖాలు తెలుసుకునేందుకు ప్రజాప్రస్థానం పాదయాత్రలో రైతుల కష్టాలు చూసి చలించిపోయి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి జలయజ్ఞంను ఆరబించిన నేత వైఎస్సార్.రైతుల ఆత్మహత్యలను చూసి ఏకకాలంలో రైతు రుణాలను మాఫీచేసి రైతుల కుటుంబాలలో వెలుగులు నింపిన నేత మహానేత వైఎస్సార్.ప్రజల సమస్యలను తెలుసుకుని వారి కష్టాలను తీర్చుడానికి చేపట్టిన చిత్తూరు జిల్లా రచ్చబండ కార్యక్రమంలో 2009 సెప్టెంబర్ 2న పాల్గొనడానికి కారుమబ్బులను సైతం లెక్కచేయకండా వెళ్ళి కానరాని లోకానికి వెళ్ళిన చిరస్మరనీయుడు వైఎస్సార్ ఆయన్ను స్మరించుకుంటూ, అభిమానులు,కార్యకర్తలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి వేడుకను నిర్వహించుంటుండగా, శనివారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని పురష్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో సలుగు పూర్ణచందర్, ఆకుల కొంరెల్లీ,వీరన్న నాయక్,కిషన్ నాయక్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి** : వైఎస్సార్ వర్ధంతిని పురష్కరించుకుని మండల కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లీ సతీష్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పలువురు నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళ్ళర్పించగా,మండలంలోని చిన్ననాగారం గ్రామంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి భస్టాండ్ సెంటర్లో వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బైరు అశోక్,బ్లాక్ కాంగ్రేస్ నాయకులు చిర్రగోని సాంబయ్య, నాయకులు గుజ్జునూరి ప్రభాకర్, కొట్టం మహేందర్,ఇనుగుర్తి గ్రామపార్టీ అధ్యక్షులు దేవులపల్లి వెంకన్న, చిన్ననాగారం గ్రామపార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్, బైరు శ్రీనివాస్,కొంతం రాములు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనివాస్‌రెడ్డి

నెల్లికుదురు, ఆగష్టు 2, ప్రభతవార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఏ శ్రీనివాస్‌రెడ్డి బాద్యతలు స్వీకరించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను మలక్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరల్‌గా విదులు నిర్వర్తిస్తున్న క్రమంలో పదోన్నతిపై నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విదుల్లో చేరినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్‌గా బాద్యతలు స్వీకరించన నేపద్యంలో కళాశాల అద్యాపక బృందం ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ సంఘం బాద్యులు పొక్కుల సదానందం, నాయిని వీరేందర్, అద్యాపక,అద్యాపకేతర బృందం పాల్గొన్నారు.




## కళాకారుడు నాగేంద్రచారీకి సన్మానం

నెల్లికుదురు, ఆగష్టు 2, ప్రభతవార్త

మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన జానపద కళాకారుడు, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రచారీకి ప్రభుత్వం తరుపున సన్మానం చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ,పారిపల్లి కొండల్‌రావు పౌండేషన్ సౌజన్యంతో జానపద సంబురాలు హైద్రబాద్ రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించగా,కళాకారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కెవి రమణాచారీ ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఆయన చేతుల మీదుగా ఘనంగా సన్మానించినట్లు తెలిపారు.



## పామాయిల్ పంటతో స్థిరమైన ఆదాయం

తొర్రూరు రూరల్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త

ఆయిల్‌ఫామ్ పంటను ఒకసారి వేసుకుంటే 4సంవత్సరాల నుండి 25సంవత్సరాల వరకు రైతుకు స్థిరమైన ఆదాయాన్ని ఇస్తుందని ఎడిఏ శోభన్‌బాబు అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్‌తో కలసి పామాయిల్, పత్తి, వరి పంటలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పామాయిల్ పంట తక్కువ పెట్టుబడి, దీర్ఘకాలిక మన్నిక గుణం కలిగి ఉంటుందన్నారు. చీడపీడల బెడద తక్కువగా ఉంటుందన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వమే సబ్సిడిని అందజేసి రైతులను ప్రోత్సహిస్తుందన్నారు. రైతులు పామాయిల్‌సాగుపై మక్కువ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవితేజ, రైతులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్,బిజెపి పార్టీలనుండి

### కాంగ్రెస్ పార్టీలో చేరికలు

తొర్రూరు,సెప్టెంబర్ 02,ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే పాలకుర్తి నియోజక వర్గంలో అభివృద్ధి జరిగిందని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం పట్టణానికి చెందిన బిఆర్‌ఎస్ 11వ వార్డు మాజీ వార్డు సభ్యుడు జంజిరాల మనోహార్ శ్రావణి దంపతులతో పాటు బిఆర్‌ఎస్,బిజెపి పార్టీలకు చెందిన 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఝాన్సీరెడ్డి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ పేరు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కె దక్కుతుందన్నారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాటలు పాలకుర్తి ప్రజలు నమ్మె పరిస్థితులో లేరని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల వలె పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు జక్కుల రామ్‌రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు సోమరాజశేఖర్,నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,చెవిటి సధాకర్,బిక్షం గౌడ్,భాస్కర్ రెడ్డి,కుశాల్,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌ల పరిశీలన : తహశీల్దార్

నెల్లికుదురు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



ఎన్నికల ప్రత్యేక కార్యక్రమంలో బాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పోలింగ్ బూత్‌లను పరిశీలించినట్లు స్థానిక తహశీల్దార్ కోడిచింతల రాజు తెలిపారు. శనివారం విలేకరు లతో మాట్లాడు తూ... ఎన్నికలకు సంబందించిన ఫామ్..6, ఫామ్..7కు సంబందించిన అంశాలపై మండలంలోని నైనాల,తారసింగ్ బావి,బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామాలకు చెందిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పలు సూచనలు,సలహాలు అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎల్‌ఓలు, సూఫర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల సమాఖ్య అధ్యక్షురాలిగా కొంరమ్మ

నర్సింహులపేట,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



మండలంలోని ముంగిమడుగు గ్రామానికి చెందిన కొంరమ్మను డిపిఎం గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఆదర్శ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కొమ్ములవంచ గ్రామానికి చెందిన నాగలక్ష్మి, కోశాధికారిగా పడిమటిగూడెం గ్రామానికి చెందిన ఉష, ఉపాధ్యక్షురాలుగా మండల కేంద్రానికి చెందిన రమ,సహాయ కార్యదర్శిగా కౌంసల్యదేవిపెల్లికి చెందిన ముత్యంలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వీరయ్య,సిసిలు బీముడు,సత్యనారయణ,సమ్మయ్య,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి రూ.10లక్షలు మంజూరు

పెద్దవంగర, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన గౌడ కులస్థులు దుంపల సమ్మయ్య ఆధ్వర్యంలో నూతన శ్రీకంఠ మహేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కొరకు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలువగా సానుకూలంగా స్పందించిన మంత్రి రూ.10లక్షలు మంజూరు చేసినట్లు వారు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షులు మేకల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బొమ్మెర కొండయ్య, మదారు, సోమన్న, కుమారస్వామి, పెద్ద కొండయ్య, అర్వపెల్లి, బిక్షం, వెంకన్న, రామన్న, రమేష్, సతీష్, శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సీతక్క ప్లెక్సీకి పాలాభిషేకం

**గంగారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

గంగారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్కకు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం ఆమె చిత్రపటంతో ఉన్న ప్లెక్సీకి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గంగారంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు గురించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించిన ఎమ్మెల్యే సీతక్క రాష్ట్ర విద్యాశాఖమంత్రి సబితాఇంద్రారెడ్డికి వినతిపత్రం కూడా సమర్పించారని, దీనికి వెంటనే స్పందించిన మంత్రి కళాశాల మంజూరు చేసారని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితాఇంద్రారెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ఏర్పాటుకు మండల కేంద్రంలో రెండెకరాల స్థలాన్ని సేకరించాలని విద్యాశాఖ అధికారులను మంత్రి ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలో శనివారం స్థల పరిశీలన కూడా చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా పాలాభిషేక కార్యక్రమంలో ఎంపిపి



సువర్ణపాక సరోజన, జెడ్పీటిసి ఈసం రమ, వైఎస్ ఎంపిపి ముడిగె వీరభద్ర, సర్పంచ్‌లు చింత సారక్క, ఈసం సమ్మయ్య, మద్దల సాంబయ్యలతో పాటు చెరుకుల సారలక్ష్మి, కాంతారావు, ధనసరి సారయ్య, జెజ్జరి సమ్మయ్య, పోతయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## కొత్తగూడలో వైఎస్సార్ వర్ధంతి



**కొత్తగూడ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

కొత్తగూడలో కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆద్వర్యంలో శనివారం వైఎస్ఆర్ 14వ వర్థంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, కాంగ్రెస్ పార్టీకి వైఎస్సార్ అందించిన సేవలను కొనియాడారు. సిఎంగా ఆయన ప్రవేశపెట్టిన పథకాలు జనాదరణ పొందిన తీరును హర్షించారు. వైఎస్సార్ ఆశయాలను సాధించే దిశగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా.నారాయణరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి,మాజీ జెడ్పీటీసి కారోజు.రమేష్,ఎంపీపీ బీనోతు. విజయరూప్‌సింగ్, వైస్ఎంపీపీ కాడబోయిన.వెంకన్న,ఎంపీటీసీ భూక్య. పుష్పలత నరేందర్,రాజం సారంగం,యూత్ అధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, బొల్లె.ఐలయ్య,అజ్మత్ పాషా,కట్రోజు. బిక్షపతి,చెన్నూ. మహేందర్, మెకానిక్ కృష్ణ,సంగి.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడలో స్కూల్‌గేమ్ క్రీడలు

**కొత్తగూడ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



67వ ఎస్‌జీఎఫ్ఐ క్రీడలు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో ఈ నెల 22నుండి23 వరకు 14,17 సంవత్సరాల బాలుర, బాలికల విభాగంలో గూడూరు జోనల్ క్రీడా సెలెక్షన్ నిర్వహిచబడుతుందని ఎంఎస్ఎస్ కొత్తగూడ పాఠశాల యందు హెచ్ఎం తోల్లెం.రామదాసు తెలిపారు.ఈ క్రీడలను జోనల్ సెక్రేటరి చుంచ్చ కొమ్మాలు రెండు రోజలు కొత్తగూడ నందు నిర్వహిస్తారని అన్నారు.ఈ సంధర్భంగా గూడూరు జోనల్ సెక్రేటరిగా కొమ్మాలును ఎన్నుకొని,పిడిలు,పిఈటీలు సాలుతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిడిలు వెంకన్న,రమేష్, నాగేశ్వరావు, నిర్మల, వెంకటేశ్వర్ రావు,విజయలలిత,పీఈటీలు దేవెందర్,ప్రవీన,పుష్పలత,స్వేత తదితరులు పాల్గొన్నారు.

## మృతకుటుంబాన్ని పరామర్శించిన నాయిబ్రహ్మణ సంఘం

**కేసముద్రం రూరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



మండలంలోని విలేజ్‌కేసముద్రం నాయీ బ్రహ్మణ సేవా సంఘం నాయకులు మడిపల్లి కృష్ణమూర్తి నానమ్మ మడిపల్లి భద్రమ్మ అనారోగ్యంతో మరణించగా ఆమె భౌతికకాయానికి సంఘం రాష్ట్ర నాయకులు ఎనగందుల మురళి, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్‌లు పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అధ్యక్షుడు మడిపల్లి నగేష్, మండల మాజీ అధ్యక్షుడు నాగవెల్లి లక్ష్మినారాయణ, నిమ్మకంటి విజయ్, సుదర్శన్, లింగాల సుధాకర్, యాకయ్య, బాలాజీ, రాజు, శ్రీను, యాకయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి

**గూడూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



దివంగత మాజీ సిఎం వైఎస్ఆర్ వర్థంతిని కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు మండలంలోని గుండెంగ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అక్కడి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్‌తో పాటు యాకుబ్‌పాషా, చంటి స్వామి, మండల మల్లేష్, రాసమల్ల యాకయ్య, రాములు, గుండెంగ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## లోక్‌అదాలత్‌ను వినియోగించుకోవాలి

**గూడూరు/గంగారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లోని జెఎఫ్‌సిఎం కోర్టులో ఈనెల 9 వరకు నిర్వహిస్తున్న నేషనల్ లోక్ అదాలత్‌ను పెండింగ్ కేసులు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని గూడూరు, గంగారం ఎస్ఐలు రాణాప్రతాప్, దిలీప్‌లు కోరారు. కేసులను పెంచుకోకుండా రాజీ ధోరణిలో వ్యవహరించి కేసులను ఉపసంహరించుకోవాలనుకునే వారు లోక్ అదాలత్‌కు హాజరై కేసులను పూర్తిగా క్లోజ్ చేయించుకోవాలని కోరారు. యాక్సిడెంట్, కొట్లాట, చీటింగ్, వివాహ బంధ వివాదాలు, చిన్నచిన్న దొంగతనాల కేసులతో పాటు ఇతర రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు. రాజీ పడేందుకు లోక్ అదాలత్‌కు హాజరయ్యే ఇరుపక్షాల వారు తమ ఆధార్‌కార్డులతో కోర్టుకు హాజరు కావాలని వారు కోరారు.

## కేసిఆర్ చిత్రపటానికి విఓఎల పాలాభిషేకం



**కేసముద్రం, సెప్టెంబర్ 2 , ప్రభాతవార్త**

తమ వేతనాల పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని ఐకెపి విఓఎలు శనివారం సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ల ప్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. స్వీట్లు పంపిణి చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అన్ని వర్గాల సంక్షేమం కొరకు కృషి చేస్తున్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో విఓఎల మండల అధ్యక్షురాలు తీగల సునిత, కోఆర్డినేటర్ రాజీర్, సిసిలు వెంకటనారాయణ, వెంకటరమణ, శ్రీనివాస్, పరశురాం విఓల సంఘ ప్రతినిధులు మేడి లక్ష్మి, సాంబయ్య, చాగంటి శ్రీనివాస్, రమేష్, సంధ్య, నెహ్రు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోని ప్రభుత్వం

**కేసముద్రం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోలేక పోయిందని సిపిఐఎంఎల్ ప్రజా పంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ఆరోపించారు. కేసముద్రంలోని వ్యవసాయమార్కెట్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఆకేరు, మున్నేరు, పాకాల వాగులతో పాటు ఇంకా ఎన్నో చిన్నచిన్న కాలువలకు ఇరువైపులా భారీ వర్షం వల్ల సంభవించిన వరద ఉధృతికి వేల ఎకరాల్లో ఇసుక మేటలు పెట్టి రైతులు పంటలు నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్న ప్రభుత్వం వారికి ఎలాంటి సాయం అందించలేదన్నారు. పంటలు నష్టపోయిన రైతులు ప్రభుత్వం ప్రకటించే సాయం కోసం చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో డివిజన్ సహాయ కార్యదర్శి బిల్లకంటి సూర్యం, సంయుక్త మండలాల కార్యదర్శి కె.భాస్కర్‌రెడ్డి, కంచాల రంగయ్య, జానకిరాములు, నేరెళ్ల బలరాం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ టికెట్ కేటాయించాలి

**కేసముద్రం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు కాంగ్రెస్‌పార్టీ నుండి తనకు టికెట్ కేటాయించాలని వర్ధన్నపేటకు చెందిన రాయపురం సాంబయ్య కోరారు. కేసముద్రం మండల కేంద్రానికి శనివారం విచ్చేసిన సాంబయ్య సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడనై 30 సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతూ పార్టీకి సేవలందిస్తున్నట్లు తెలిపారు. పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా అందరం కలిసి పనిచేస్తామని, అయితే తనకు టికెట్ కేటాయిస్తే గెలిచి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం మండల అధ్యక్షుడు కట్ల వెంకన్న, ఎల్లయ్య, వెంకన్న, మల్లయ్య పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి విరాళం


**కేసముద్రం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న ప్రతిష్టాపన వేడుకలను పురస్కరించుకొని బ్రహ్మంగారి తండావాసులు రూ.30వేలు విరాళంగా అందజేసారు. వీరబ్రహ్మేంద్రస్వామివారి ఆలయంలో అభయా ంజనేయస్వామి, నవగ్రహ దేవతామూర్తులు, ద్వారపాలక విగ్రహ యంత్ర ప్రతిష్ట వేడుకలు మూడు రోజులుగా జరుగుతున్న విషయం తెలిసిందే. కాగా ఆలయం ఉన్న బ్రహ్మంగారి తండావాసులు విరాళం అందజేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బోగోజు నరసింహాచారి, తంగిలపల్లి భాస్కర్, లక్ష్మణచారి,

## కేసముద్రంలో వైఎస్సార్ వర్ధంతి

**కేసముద్రం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్థంతిని కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం కేసముద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకున్న మహానుభావుడు వైఎస్సార్ అని కొనియాడారు. పేదలకు విద్య, వైద్యం అందుబాటులోకి తెచ్చాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, నాయకులు దస్రునాయక్, అంబటి మహేందర్‌రెడ్డి, బానోతు వెంకన్న, రావుల మురళి, సుధాకర్, విక్కి, శ్రీను, జలెందర్, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, సంపత్, రాంబాబు, నరేష్, మహబూబ్, గణేష్ పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

### నేటి వరకు పోలింగ్ స్టేషన్‌లలో ఓటు నమోదు కేంద్రాలుంటాయని వెల్లడి..



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అక్టోబర్ 1, 2023నాటికి 18సంవత్సరాలు నిండిన పౌరులు తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారం భూపాలపల్లి జడ్పీహెచ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ బూత్ లెవల్ అధికారులు వారి పోలింగ్ కేంద్రాల వారీగా చనిపోయినా వ్యక్తుల పేర్లను తొలగించి అలాగే ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓటుహక్కు కలిగి ఉంటే సదరు వ్యక్తి అభిప్రాయం మేరకు ఒకటి తొలగించి వారు చెప్పిన అడ్రస్‌లో ఓటుహక్కును వినియోగించుకునేలా చూడాలని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అట్టి సందేహాన్ని మేము వివిధ రాజకీయ పార్టీ నాయకులతో మాట్లాడి వారి సూచన మేరకు ఓటరు జాబితా సవరణ చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కొత్తగా ఓటరు నమోదుకు వచ్చిన విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఓటు హక్కును సద్వినియోగంకు పునాదులు వేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై సలహాలు సూచనలు చేశారు. బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంప్ నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని, అక్టోబర్ 1, 2023నాటికి 18సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు ప్రత్యేక క్యాంపులను వినియోగిస్తూ తమ పేర్లు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీ సిఈఓ విజయలక్ష్మి, భూపాలపల్లి తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగి పోర్లుతున్న వాగులు..



**మహముత్తారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

మహముత్తారం మండలంలో శనివారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షానికి వాగులు పొంగి పోర్లుతున్నాయి. మండలంలోని పెద్దవాగు, కోనంపేట వాగు, హస్పిటల్ వద్ద గల వాగులు ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వాహనదారులు, ప్రయాణీకులకు, బాటసారులకు అంతరాయం ఏర్పడింది.

## పోషణ పార్కుల ఏర్పాటుకు

# అనువైన భూమిని గుర్తించాలి

### ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ములుగు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**



పోషణ పార్కుల ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్‌లో నీతి ఆయోగ్‌లో భాగంగా అత్యంత వెనుకబడిన మండలాల అభివృద్ది కోసం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కన్నాయిగూడెం మండలంలో ముప్పనపల్లి, ఏటూరు, చింతగూడ, ఏటూరునాగారంలో చిన్నబోయిన పల్లిలో క్రీడా ప్రాంగణాల దగ్గర చదువైన ప్రభుత్వ భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. పోషణ పార్కుల్లో క్యారెట్, ఆలుగడ్డ, ఉల్లిగడ్డ, బీట్ రూట్ అధిక ప్రోటీన్స్ ఉత్పన్న కూరగాయలు, పండ్లు పండించే ఏరా ్పట్లు చేయవలసిందిగా,ప్రభుత్వం కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగం చేసుకునే విధంగా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, డిఆర్‌డిఓ నాగ పద్మజా, డిడబ్ల్యుఓ ప్రేమలత, డిఎఓ గౌస్ హైదర్, డిపిఓ వెంకయ్య, కలెక్టర్ ఏఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె విరమించాలని కోరిన డిఎంఅండ్‌హెచ్ఓ

### ససేమిరా అన్న సెకండ్ ఏఎన్ఎంలు



**ములుగు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**

తమ న్యాయపరమైన సమస్యలు తీర్చాలని 18 రోజులు సెకండ్ ఏఎన్ఎంలు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద సమ్మె చేస్తున్నారు. దీనితో ములుగు డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య ధర్నా శిబిరం వద్దకు చేరుకొని సమ్మె విరమించాలని కోరడం జరిగింది. అందుకు ఏఎన్ఎంలు ఒప్పుకోకపోగా సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాయం సరోజన, కోడి సుజాత లు మాట్లాడుతూ పద్దెనిమిది రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని అన్నారు. సెకండ్ ఏఎన్ఎంలను పరీక్షలతో నిమిత్తం లేకుండా రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వడంతో పాటు మిగతా సమస్యలు పరిష్కరించాలని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏఐటియుసి నాయకులు జెరిపోతుల పైడిబాబు, సరోజన, సుజాత, వజ్ర, సులోచన, ఆదిలక్ష్మి, వెంకటమ్మ, వెంకటలక్ష్మి, వీరలక్ష్మి, రజిత, శోభారాణి, ధనలక్ష్మి, పావని, సమ్మక్క, భాగ్యమ్మ,పుష్పలత,చంద్రకళ, గంగా, ఎల్లారీశ్వరీ, పుణ్యవతి పాల్గొన్నారు.

# వరంగల్ కమీషనరేట్ లో సైబర్ ఠాణా

## వరంగల్ పోలీస్ కమీషనరేట్ ఏ.వి.రంగనాథ్



**వరంగల్ క్రైం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**

సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర సేవల కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ వినియోగంతో పాటు అదే స్థాయిలో సైబర్ నేరాలపై అదే రీతిలో ఫిర్యాదులు అందుతున్నాయి. ఇది దృష్టిలో వుండుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు అవసరమైన ప్రదేశాన్ని పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో క్షేత్ర స్థాయిలో అధికారులతో కల్సి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ భవన ప్రాంగణంలో సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన మౌళిక సదుపాయల ఏర్పాటు, అధికారులు, సిబ్బంది కేబిన్లు, సైబర్ ల్యాబ్ ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో చర్చించారు. సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ద్వారా సైబర్ కేసులు నమోదు చేయడం, దర్యాప్తు, నేరస్తుల అరెస్టు చేపడుతారు. ఇందు కోసం ఒక ఏసీపీ, ఒక ఇన్స్ స్పెక్టర్, ముగ్గురు ఎస్.ఐలు, ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్ళు, పన్నెండు మంది కానిస్టేబుళ్ళు ఈ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తారు. ఇకపై సైబర్ బాధితులు సామాజిక మద్యామాల ద్వారా గాని 8712672222 లింక్ ద్వారా గాని ఫిర్యాదు చేమవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ లు సంజీవ్, సురేష్ కుమార్, ఏసీపీలు విజయ్ కుమార్, జనార్దన్ రెడ్డి, నాగయ్య, అనంతయ్య, ఇన్స్ స్పెక్టర్లు లక్ష్మీ నారాయణ, సంతోష్, ఆర్.ఐ శ్రీధర్ పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ఏర్పాటు

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

కన్నాయిగూడెం మండలానికి గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మండలానికి ఇంటర్ కళాశాల కావాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క కోరగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించి కన్నాయిగూడెం మండలానికి ఇంటర్ కళాశాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం జరిగింది. ఇంటర్ కళాశాల ఏర్పాటుకు కొరకు మండల కేంద్రంలో 2ఎకరాల స్థలం కేటాయించి పనులు ప్రారంభించాలని ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కమిషనర్‌కి జిల్లా అధికారులకు మంత్రి ఆదేశాలు జారీచేయడం జరిగింది. అలాగే కన్నాయిగూడెం మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డికి ములుగు ఎమ్మెల్యే సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే మండల ఎంపీపీ జనగం సమ్మక్క, జడ్పీటిసి నామకరం చందు గాంధీ, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి అఫ్సర్ పాషా, మండల ఇంచార్జీ, జాడి రాంబాబు, వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, ఎంపీటీసీ చిట్యాల శైలజ అరుణ్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి సబిత ఇంద్రారెడ్డికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## టెట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ సిక్తాపట్నాయక్

**ప్రభాతవార్త- హన్మకొండ:**

టెట్ పరీక్షను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశమైన ఈ నెల 15న టెట్ పరీక్ష కొనసాగనున్న నేపథ్యంలో కలెక్టర్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఉదయం 9.30 గంటల నుండి 12 గంటల వరకు మొదటి స్టేషన్‌లో జరిగే పేపర్-1, అలాగే రెండవ సెషన్‌లో మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహిస్తున్నామని అన్నారు. 42 పరీక్ష సెంటర్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసి ఆర్ఎంకు సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాల్సి న ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరిక్ష సజావుగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదే సూచించారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్ష జరిగేలా ఆయా శాఖల అధికారులు, సమన్వయంతో పని చేయాలని సూచించారు. టెట్ పరీక్షలకు సంబంధించి అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో గణేష్, డీఈవో అబ్దుల్ హై, డీఎంహెచ్‌వో సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

